1.5.1997 14 పేజీలు వెలువడి:69 వారం:18 వెలకేవలం రూ.0.25పై Phone: 327354 Regd. No. HNL 18



ఉదయాద్రి దినపత్రిక

నెల్లూరు జిల్లా ప్రత్యేక సంచిక

పురపాలనలో పరపీడనకే పెద్దపీట!

నెల్లూరు మునిసిపాలిటీ దోపిడి దొంగల నిలయంగా మారి పోతూంది. అభివృద్ధి కార్యక్రమాలతో దాన్ని ముందుకు నడిపించాలని ఛేర్మన్ ఆనం వివేకానందరెడ్డి ప్రయత్నించే కొద్ది - దాన్ని అవినీతి పూబి అట్టడుగుకు ముంచి వేస్తున్నారు అధికార్లు. అమాట కొస్తే ఏ మునిసిపాలిటి చరిత్ర అయినా అంతే. అయితే పనిచేయాలనే ఉత్సాహం, ఆవేశం, టపిక కల్గిన ఛేర్మన్ వుండి కుర్లి కంపు కొడుతున్నాయి. ఎవరికి దొరికింది వారు దోచుకొని తినడమే పురపాలక సంఘం పనితీరు ఇప్పుడు.


ఇళ్ల పన్నులు ఒక పెద్ద కుంభకోణం. బిల్ కలెక్టర్లు, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లు కలిసి కొన్ని లక్షల రూపాయల పన్నులు దండి, ఖజానాకు చెల్లించకుండా వడ్డీ వ్యాపారాలు చేసుకొంటున్నారు. కొందరు బిల్ కలెక్టర్లకు పది పదిహేనేళ్ల నుంచి బదిలీలు లేవట. అందువల్ల వారు చెల్లించిందే పన్ను వసూలు, ఆయా ప్రాంతాలలో పన్ను ఎంత, వసూలెంత, బాకీ ఎంత అన్న లెక్క మునిసిపాలిటీ అధికార్లకు తెలియదు. అప్పుడప్పుడు బదిలీలు వుంటే - పుస్తకాలు స్వాధీనం చేసుకోవడం ద్వారా వాస్తవ పరిస్థితి అర్థమౌతుంది. ఒక బిల్ కలెక్టరు 10 లక్షల రూపాయల వరకు మునిసిపల్ సొమ్ము స్వాహా చేశాడని వినికిడి; కాని ఆటువంటి వారిపై చర్య తీసుకొనే దమ్ము అధికార్లకు లేదు. వార్ధంతగా అక్కడ పాతుకొని పోయారు.

మండపాల విధి. చిన్నబజారు, స్టోన్‌హౌస్‌పేట ప్రాంతాలలో పదేళ్లకు పైనుంచి పన్నులు కట్టని వారున్నారట; వీరందరికీ బిల్ కలెక్టర్లతో లావాదేవీ లుంటాయి. బిల్ కలెక్టరు రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లకు, వారు రెవిన్యూ ఆఫీసర్‌కు, ఆయన మునిసిపల్ కమిషనర్‌కు వాటాలిచ్చి నర్చుకొ పోతుంటారు.

టౌన్ ప్లానింగ్ విభాగం ఒక మహా సముద్రం. ఒక్కొక్క బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్ రాబడి నెలకి లక్షకు పైగా వుంటుందని అంచనా. ఓల్డ్ టౌన్‌లో ఇది మరీ జాస్తి. లంచాల సొమ్ము లెక్క పెట్టుకోవడానికే వీరికి సమయం చాలడం లేదు. ఫలితం - టౌన్‌లో ప్లానింగ్ అన్న పదానికి నిలువ వీడ లేకపోవడం. నది వీధిలో ఇల్లు కట్టినా, ప్లాట్ ఫారం ఆక్రమించి అంగడి నిర్మించినా, అనుమతి లేకుండా ఐదంతస్తుల మేడలు లేపినా అడిగే వారు లేరు; అడ్డగించే వారూ లేరు. టౌన్‌లోని ఏ అపార్ట్‌మెంటుకు కూడా మూడంతస్తులకు మించి అనుమతిలేదు; కాని నాలుగు, ఐదు ఫ్లోరు కట్టి, అమ్ముతున్నారు. హోటళ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌ల సంగతి అడుగనే అవసరం లేదు. పార్కింగ్ వసతి వుండదు; రోడ్ల మీదకు సన్‌షేడ్లు వచ్చేస్తున్నాయిఎ ఫైర్ యాక్సిడెంట్ల పరిగణన లేదు; డ్రైనేజి వసతి చూడడం లేదు.

ఇంజనీరింగ్ విభాగం వుంది చూశారు - అది అధికార్ల పాలిట కామధేనువు. పిండిన కొద్ది పాలుపచ్చినట్లు, తిన్న కొద్ది డబ్బు పూరుతుందిక్కడ. పగం మంది కౌన్సిలర్లకు ఇందులో వాటా వున్నట్లుంది. దొంగలు దొంగలు పూళ్లు

> కౌన్సిలర్లు, అధికార్లు కలిసి నెల్లూరు మునిసిపాలిటీని దోపిడీ నిలయంగా మార్చి పారేస్తున్నారు!




భారత నూతన ప్రధాని ఐ.కె. గుజ్రాల్

కొరవ 11 పేజీలో

తమిళ తంబికి తెలుగుగంగ ఎండమావేనా?

తమిళ తంబి గొంతు తడపను ఈ ఏడాదైనా తెలుగు గంగ రాష్ట్రం ఎల్లలు దాటుతుందా అన్నది సందేహమే. గత ఏడాది ఆర్భాటంగా, హడావుడిగా సత్యవేడు దగ్గర సభపెట్టి, తెలుగు గంగ కాల్వలోని వాననీటిని ఒక చెంచాడు ముంచి, కరుణానిధి దోసిట్లో పోశాడు చంద్రబాబు. కాని తీరా కండ్లేరు నుంచి నీరు వదిలేసరికి కాలువ కట్టలు ఇసుకతో కట్టిన పిచుక గూడుల వలె కొట్టుక పోయాయి; కాలువ అడుగునుంచి రంధ్రాలు పడి ప్రక్కనుండే పొలాలకు నీరు వరదలై పారింది; కొండ చరియలు కూలిపడి కొన్ని చోట్ల కాలువ పూడిపోయింది. ఇది జరిగి ఎనిమిది నెలలు కావస్తున్నా ఇప్పటికి వాటిని పరిదిద్దడం ఇంజనీర్ల తరం కావడం లేదు. కాలువ త్రవ్వకం సమయంలో జరిగిన అలివిమాలిన అవినీతే అందుకు కారణం. కొన్ని దగ్గర్ల కనీస మట్టానికి కూడా తవ్వకుండానే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేశారట. మట్టి కట్టల కన్సాలిడేషన్ జరగనే లేదు. దానితో లీక్‌లు వెల్లువెత్తు తున్నాయి. కనీసం ఇప్పుడైనా వాటిని పరిదిద్దడంలో చిత్త శుద్ధి వుండి వుంటే బాగుండు కాకుంటే ఆగష్టు వాటికైనా తెలుగు తీర్థం

కొరవ 2 పేజీలో



సూతన ప్రధాని ఐకె గుజ్రాల్‌ను ఢిల్లీలో కలిసి అభినందిస్తున్న నెల్లూరీయుడు, విశాఖ ఎమ్పీ తిక్కవరపు సుబ్బరామరెడ్డి.

ACS
ఏసీఎస్ కంప్యూటర్ శిక్షణ
SUMMER SPECIAL
50% Off
On advanced Courses
AUTOCAD, MULTIMEDIA, FOXPRO, COBOL, UNIX, C, C++, DTP & PGDCA
Admissions Opens - 2nd May Admissions Closed - 15th May
Through
ACADEMY OF COMPUTER SCIENCES
16/1084, Ist FLOOR, SAIBABA COMPLEX, TRUNK ROAD, NELLORE.
Join ACS - where your future begins .....

ESTD : 1989
VEDAVYASA ENGLISH MEDIUM SCHOOL
(Recognised by the Govt. of A.P)
Near R.T.C. Bus Stand, Ravindra Nagar, Nellore - 3. Ph : 328760
Admission on Merit Basis only / Admission Started from LKG
L.K.G., U.K.G. క్లాసులకు తప్ప అన్ని తరగతులకు
ప్రవేశ పరీక్ష ప్రతిరోజు ఉ॥ 10 నుండి 1 గం॥ వరకు
హాస్టల్ వసతి కలదు
Rtn. A.P. BALAJI
Correspondent

బ్రాందీ అంగళ్లకు అడుగడుగున గండాలే!

సునీల్ పెట్టిపై కవిష్మా కన్నెర



తనపై లేనిపోని కథలల్లి ప్రచారం చేస్తున్నాడని హీరో సునీల్ పెట్టిపై కారాలు మిరియాలు నూరుతోంది కవిష్మా కపూర్. గోవిందాతో కొన్ని శృంగార సన్నివేశాలు, వాటిలో కొన్ని వికార పోకడలు పోయిన మాట నిజమే; అంత మాత్రాన నాపై దుమ్ము చల్లాలా? అందుకే ఇకపై అతనితో ఏ సినిమాలో కూడా నటించనని నిర్మాతలకు చెప్పేశా – అన్నది అందాల నటి. ఈ మధ్య ఈ పడతికి, రవీనా టాండన్‌కు మధ్య పెద్ద వాగ్యుద్ధం జరిగింది. విషయం మామూలే – ఎవరెవరితో తిరిగారన్నది!

ఆస్తులున్నా పస్తులే!

ఆస్తున్నా పస్తులుండే దేవుళ్ల జాబితాలో త్వరలో పూరీ జగన్నాథుడు చేరబోతున్నాడా? పూరీ ఆలయం **ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో చిక్కు**కొందని తెలుస్తోంది. ఈ ఏడాది ఆలయ బడ్జెట్‌లో 32 లక్షల లోటు ఏర్పడిందట! ఈ ఏడాది ఒరిస్సా ప్రభుత్వం ఈ ఆలయానికి 1.15 కోట్ల రూపాయల గ్రాంటు ఇచ్చింది. అయినా అది ఒక మూలకు రాలేదంటున్నారు. ప్రతి రోజూ 40 వేల మంది భక్తులు సందర్శించే పూరీ ఆలయానికి 40 వేల ఎకరాల ఆస్తులున్నాయి. అయితే వాటిలో అధికశాతం అన్యాక్రాంతమై పోవడంతో పాపం జగన్నాథుడు ఆదాయం లేని అనాథుడై పోతున్నాడు.

భయంకర వరదలు

1935లో చైనాలోని హ్యాంగ్ - హూ నదికి వచ్చిన వరద ప్రపంచ చరిత్రలోనే అత్యంత భయానకమైనది. ఈ వరదల్లో 35 లక్షల మంది జనం నీటిలో కొట్టుకపోయారు.

మొదటి పేజీ కొరవ

తమిళుల దాహార్తి తీర్చ గల్గుతారు. కాని ఆ పరిస్థితి లేదు. ఇప్పుడు ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై అవకతవకగా పనులు కానిస్తుండడంతో కాలువ సామర్థ్యం పట్ల సందేహాలు తలెత్తుతున్నాయి. చంద్రబాబు నిజం తెలుసుకొని నిజాయితీ పరులైన అధికారుల నెవరినైనా పంపి, జాగ్రత్త పడకుంటే ఈ ఏడాది కూడా తెలుగు గంగ పట్టి ఎండమావిగానే మిగిలి పోతుంది.


మద్య నిషేధం సడలించి, రాష్ట్ర మంతటా విస్కీ, బ్రాందీలను పీపాల కొద్దీ అమ్మించి, ఖజానాను కోట్ల కాసులతో నింపాలని ముఖ్య మంత్రి చంద్రబాబు చాలా గట్టి యత్నం చేస్తున్నాడు కాని – నెల్లూరు వరకు ఆయన పప్పులు వుడికేటట్లు కన్పడడం లేదు. గత రెండేళ్లుగా మద్య నిషేధ ప్రచారోద్యమం చప్పబడి పోవడంతో, అది నీరు గారి పోయిందని భ్రమపడి, ధైర్యంగా మద్యం ప్రవేశ పెట్టాడు చంద్రబాబు. కాని అది పూర్తిగా చల్లారి పోలేదని; నివురు గప్పిన నిప్పువలె ప్రజల గుండెలలో దాగి వుందని బ్రాందీ అంగళ్లకు పెండ్లు పిల్లీ వరకు ఎవరికీ అర్థం కాలేదు.



మద్యనిషేధ ఉద్యమకారులను నడివీధిలో నిలబెట్టి చావచితక దన్నారు పోలీసులు; అటువంటి దృశ్యాలలో ఒకటి.

15 తేది కస్తూరిబా కళాక్షేత్రంలో బ్రాందీ షాపుల కోసం వచ్చిన పెండ్లను విప్పి, చదివి, ఖరారు చేస్తారని ప్రకటించడంతో దానిపై నిరసన తెల్పడానికి అన్ని పార్టీలూ సమాయత్తమైనాయి. ఆ నిరసనోద్యమాన్ని భూతద్దంలో చూసి, భూమి బ్రద్దలౌతుంటే కాపాడ డానికి ప్రయత్నించి నంత బ్రహ్మాండంగా పోలీసులు ప్రతిఘటనకు సిద్ధం కావడంతో మార్చి 15 తేది నెల్లూరు టౌన్ యావత్తు ఒక రణరంగం వలె తయారైంది. పోలీసుల క్రౌర్యం అంటే ఎట్లా వుంటుందో ఆ రోజు ప్రత్యక్షంగా అనుభవించారు నెల్లూరు పౌరులు. ఎస్పీ శ్రీ పూర్ణచంద్ర రావు దీన్ని ఒక ప్రతిష్ట సమస్యగా భావించి నట్లున్నారు. ఆయనకు పైనుంచి వచ్చిన ఆదేశాలూ అట్లనే వుండినాయి. ఆరు నూరైనా, నూరు ఆరైనా ఉద్యమ కారులు ప్రదర్శనలు జరపకుండా నిరోధించమని చంద్రబాబు నుంచి ఫర్మానా అందినట్లుంది. ఆ దెబ్బతో 1200 మంది పోలీసులను రప్పించారు. వెంకట రమణ థియేటర్ నుంచి ఫత్తేఖాన్ పేట వరకు బ్యారికేడ్లు నిర్మించి, నేమ్యాన్ టౌన్ వలె చేసేశారు. టౌన్‌లోకి బస్సులు, లారీలు రాకుండా పొలిమేర లలోనే నిలిపేశారు. ఎక్కడ నలుగురు గుంపుగా వస్తుండినా తరిమి కొట్టారు.

గొలుసు త్రెంచుకొన్న వే కుక్కల వలె పోలీసులు ప్రదర్శ కారులపై విరుచుక పడ్డారు. మొద లాఠీ దెబ్బ రుచి చూసింది – సిపిఎ నేతలు. జన విజ్ఞాన వేదిక నేత డాక్ట విజయ కుమార్‌ను, ఆయన భా శ్రీమతి ఉషారాణిని ఫత్తేఖాన్ పే సెంటర్‌లో క్రింద పడేసి తన్నార ఆత్మకూరు సబ్‌ఇన్స్‌పెక్టర్ శివప్రసా మరీ ఉన్మాదంతో ఉషారాణి చీర పట్ లాగేశారు. అడ్డం పోబోయి కార్యకర్తలను దాపిచేక తన్నారు. పలుగురికి తలలు పగిలాయి; అరడజ



చేతులు విరిగాయి. పది మందికి పైగా వీపులపై వాతలు తేలాయి.

గాంధీ బొమ్మ దగ్గర ఇంకొక పోలీసులు గుంపు బిజెపి కార్యకర్తలపై దాడి చేసింది. వారి నాయకుడు మిడతల రమేష్‌ను లాఠీలతో సలగ గొట్టారు. కాంగ్రెస్ వారులపై మాత్రం ఎందువల్లో కాలూ చూపలేదు. బలవంతంగా అందర్నీ బస్సు లెక్కించి, టూటౌన్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఇది తెలిసిన ఇది పూర్తయ్యి టప్పటికి పెండ్ల ఖరారు పూర్తయి పోయింది. అయినా పోలీసుల పట్టిన దౌర్భాగ్యం దురద తీరలేదు. కళాక్షేత్రం ఎదురుగానే పలుగురు బిజెపి కార్యకర్తలను పట్టి వ్యాన్‌లో వేసి, లాఠీలతో పళ్లు కుళ్లబొడిచారు. అక్కడి నుంచి తిరిగి గాంధీ బొమ్మ దగ్గర సిపిఎం కార్యకర్తలపై దాడి చేశారు.

కొరవ 9 పేజీలో

Estd. 1990 Ph : 332062

విజ్ఞాన్ ఇంగ్లీషు మీడియం స్కూల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచేగుర్తించబడినది

కొండాయపాళెం గేటు వద్ద, రవీంద్రనగర్, నెల్లూరు.

L.K.G.నుండి 5 వతరగతి వరకు ఇంగ్లీషు మీడియంలో చక్కని శిక్షణ

6th To 10th ప్రైవేట్ విద్యార్థులకు తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలలో చక్కని శిక్షణ.

లక్షిషన్లు జరుగుచున్నవి, 7th 10thలకు క్లాసులు ప్రారంభం, స్కూలు పునఃప్రారంభం : జూన్‌లో

ప్రిన్సిపాల్: వై. శ్యామ్ సుధాకర్ B.Sc., B.Ed., D.Ph.(M.Sc.)

స్థూలకాయంతో బాధ పడుతున్నారా! కఠిన ఉపవాసాలు, కష్టమైన ఎక్సర్‌సైజులు లేకుండా 6 నుండి 8 వారాలలోపు 6 నుండి 8 కేజీల వరకు బరువు తగ్గే సులువైన మార్గం

డా॥ సుమిత్రాస్ ఒబేసిటి క్లినిక్

డా॥ సుమిత్ర MBBS, DGO.

డా॥ వై. రాజశేఖర్ రెడ్డి MS. (General Surgeon)

నెల్లూరు జిల్లాలో మొట్టమొదటి సారిగా స్పాట్ రిడక్షన్

ఒకే ఒక సిట్టింగ్‌లో ఒక అంగుళం దాకా బాడీ చుట్టుకొలత తగ్గించటం, చర్మంమీద ముడతలు తగ్గించి, బిగుతుగా ఉంచటం చేసే Spot Reduction Machine కూడా కలిగి ఉండటం మా క్లినిక్ యొక్క ప్రత్యేకత

కె.సి.రెడ్డి హెల్త్‌కేర్ సెంటర్

సాయిబాబా గుడి ప్రక్కన, గాంధినగర్, నెల్లూరు. ఫోన్ : 325949

ESTD : 1975 PHONE : 71124

WE INCULCATE A SENSE OF DISCIPLINE & VALUES OF LOVE & JOY

St. Paul's English Medium High School

(RECOGNISED BY THE GOVT. OF A.P.)

NEAR MYTHILI THEATRE, KOVUR



L.K.G. to 10th Class

ADMISSIONS FROM 1st JUNE

SCHOOL REOPENS ON : 6th JUNE

HOSTEL FACILITIES ARE AVAILABLE

Our Motto is Virtue & Wisdom

Contact
The Headmistress
St. Pauls English Medium High School,
Kovur

YOUNG MEN & WOMEN TEACHERS WITH ENTHUSIASM AND COMMITMENT ARE INVITED TO APPLY WITH BIO-DATA FOR ALL SUBJECTS

గుజ్రాల్‌దీ అల్పాయువేనా?

దేవగౌడ నాయకత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం అల్పాయుష్మంతురాలని అనుకున్నాం కానీ, అది మరీ అంత అల్పాయుష్మంతురాలా తుందని ఎవరూ వూహించలేదు. పది నెలలకి ప్రాణం కొరి గట్టింది దానికి ! విధి నాటకంలో ఒకటో కృష్ణుడు పోయి, రెండో కృష్ణుడు స్టేజీ మీదకు వచ్చి పాట అందుకున్నట్లు ఐకె గుజ్రాల్ 21 తేది ప్రధానిగా ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. తతిమా డ్రామా ట్రూప్ అంతా దేవగౌడ పదిలి వెళ్లింది! ఒక మంత్రి మినహా మిగతా అందర్నీ యధాతథంగా మంత్రి వర్గంలోకి తీసేసుకున్నారు.

సీతారాం కేసరి సృష్టించిన మూడు వారాల రాజకీయ సంక్షోభం సుఖాంతమైనా - మరింత తీవ్రమైన ప్రభుత్వ అస్థిరతకు, రాజకీయ కల్లోలానికి ఈ ప్రమాణ స్వీకారం నాడే బీజం పడింది. రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఎంతో ఓర్పుగా, ఎంతో నేర్పుగా కాంగ్రెస్, యునైటెడ్ ఫ్రంట్ నేతలను దారికి తెచ్చి సమస్య పరిష్కరించాడనాలి. ఒక దశలో రాష్ట్రపతి మధ్యంతర ఎన్నికలకు సుముఖంగా వున్నాడన్న పదంతులు వ్యాపించి ఎమ్మెల్యలంతా పాతలిపోయారు. ఆ భయమే నాయకులను దారికి రప్పించింది. లేకుంటే ఒకరికి పది మంది ప్రధాని కుర్చీకోసం వెంపర్లాడు తుండిరి. దేవగౌడ కాగా లేనిది తానెందుకు కాకూడదన్న అభిప్రాయమే అందరిలో! చంద్రబాబు, మూపనార్, లల్లూప్రసాద్, ములాయంసింగ్, శరద్‌యాదవ్... అల్లా ఒకరేమిటి, అందరికీ ఆశే! వీరందరూ తన్నుకొని తనకి ఛాన్స్ ఇస్తారేమోనని సీతారాం కేసరి గుంట దగ్గర నక్కవలె కాచుకొని వుండినాడు. కానీ సిపిఎం నేత హరికిషన్ సింగ్ సూర్జిత్ మొదటగా తేరుకొని ఐకె గుజ్రాల్‌ను కుర్చీపై కూర్చొబెట్టాడు. చంద్రబాబు ద్వారా ఆ పని జరిపించాడు. దాదాపు వారం పాటు పదవీ వుబలాటంతో వుండే వారందరినీ కలిసి ఒక్కొక్కరిగా నచ్చచెప్పి బుజ్జగించి, ఒప్పించే డ్యూటీ చంద్రబాబుపై పడింది. ఒక్కొక్క రోజు అర్ధరాత్రి దాటి వేకువఝాము వరకు బ్రతిమలాటతోనే గడిపారాయన. ఎట్టయితేనేమి - చిట్ట చివరకు అందరి



కింగ్‌మేకర్ అనిపించుకొన్నాడు చంద్రబాబు

కోటా గుజ్రాల్ మాట పలికించారు.

కాని పురిటిలోనే పంది కొట్టినట్లు - ప్రమాణ స్వీకారానికి ఐకె మూపనార్ గైర్‌హాజరయ్యారు వారి టిఎంసికి చెందిన నలుగురు మంత్రులూ మాకు పదవులు వద్దు పొమ్మన్నారు. ఎప్పుడూ ఏ అధికార సన్నిహితుడని పేరుమోసి సిపిఎం వీతలు అర్థం పతరం; దానికి ఫ్రంట్‌లోని వారంతా గంగిరెద్దుల వలె తలలూపడం టిఎంసికి కోపం తెప్పించింది. మూర్ఖిత్ వంటి వాళందరూ ఎంత బ్రతిమలాడినా మూపనార్ మనోవ్యధ తీర లేదు. ఆత్మాభిమానం పోయిన తర్వాత ఇంకెందుకీ రాజకీయ లంపటం అన్న వేదాంత ధోరణిలో మద్రాసుకు వెళ్లి పోయారాయన. మనసు మార్చుకొని, మంత్రులను ఢిల్లీకి పంపడానికి ఆయనకు వారం రోజులు పట్టింది. 1 తేది ఆ నలుగురూ ప్రమాణ పత్రం చదవ బోతున్నారు.

బల్లలకగానే పండగ కాదన్నట్లు - టిఎంసి చిదంబరం టీం లోపలికి వచ్చినంత మాత్రాన గుజ్రాల్ కష్టాలు తీరలేదు. లల్లూ ప్రసాద్ యాదవ్ గడ్డిమేసిన నేరం రుజువైందని సిబిఐ ప్రకటించడంతో జనతాదళ్‌లో ముసలం పుట్టింది. లల్లూ - నిప్పు తొక్కిన కోతి చందాన గంతులేస్తున్నాడు. ఆరునూరైనా, మీరు అధికార విపక్ష ముఖ్యమంత్రిత్వం పదిలిరి తిరిగి లల్లూ ధిషణ ప్రతిజ్ఞ చేయడంతో పాపం గుజ్రాల్ సంకటంలో పడిపోయారు. లల్లూపై ఏదో ఒక చర్య తీసుకోకుంటే తన ప్రభుత్వమే జనం దృష్టిలో దులకనై పోతుంది; చర్యకు పూనుకుంటే లల్లూ తనదే పీకిపారేయత్నం చేస్తాడు. ఇంకొక ప్రక్క, ఆయన విషయంలో రాజీపడితే సిపిఎం వంటి వామపక్షాలు మద్దతు వుపసంహరిస్తామని బెదిరిస్తున్నాయి.

కాంగ్రెస్ విషయంలోనూ సిపిఎం బెదిరింపులు అల్లానే వున్నాయి. ఫ్రంట్, కాంగ్రెసులు ఒక కోఆర్డినేషన్ కమిటీ వేసుకొని, పరస్పరం సహకరించుకోవాలని ఒప్పందం; కానీ సిపిఎంకి అది సుతరామూ ఇష్టం లేదు. ఈ కమిటీ పాకుతో ప్రభుత్వంపై కాంగ్రెస్ పెత్తనం పెరిగి పోతుందన్నది వారి భయం. అప్పుడు వప్పుకొని ఇప్పుడు కాదంటే కాంగ్రెస్ అలుగుతుందని గుజ్రాల్‌కు లోలోపల జడుపు జ్వరం. కేసరి తక్కువ తిన్నాడా - ఏ కమిటీ లేకుండానే గుజ్రాల్ నెత్తిన స్వారీకి యత్నిస్తున్నాడు. ప్రధాని పిఎస్‌గా ఎవరుండాలి. ఏఏ కార్యదర్శి ఎట్లాట్లా

కొరవ 10 పేజీలో

విన్న మాటే తప్పేమిటి?



మీ విమర్శలతో న్యూసెన్సండీ. నిండుగా చీర కప్పుకొని తిరిగే కన్పిస్తే తప్పు పడతారు; కొంచెం పర్లు చూపిస్తే సెక్సీ అని లొట్టలేస్తారు. పర్లు ప్రదర్శిస్తే తప్పేమిటంట? ఇప్పుడు మనం వుండేది ఎందుకని యుగంలో! నాకు పర్లు వుంది చూపడానికి; ప్రేక్షకులకు కళ్లున్నాయి చూడడానికి మధ్యలో మీ గొడవేమిటని అడర గొట్టసింది - ఊర్మిళ ఒక విలేఖరిని!

అత్తరు ప్రచారం

పారిశ్రామిక వేత్తలు తాము ఉత్పత్తి చేసే వస్తువులను సినీ తారల పేరున మార్కెట్టులోకి పంపటం అలవాటే కదా! ఫ్రెంచి సువాసనా వస్తువులను గతంలో ఎలిజిబెత్ టేలర్, ఓమర్ షరీఫ్ వంటి తారల పేర్లతో విడుదల చేశారు. అందుకు ఆ తారలు లక్షల్లో పారితోషికం తీసుకున్నారను కోండి.

కొత్తగా దుబాయికి చెందిన ఒక అత్తరు పంపిణీ సంస్థ తాము పంపిణీ చేస్తున్న అత్తరుకు మాధురీ దీక్షితో పేరుమ అరువుకు తీసుకోవాలను కున్నది. కాని పారితోషికం విషయం కుదరక పోవటంతో ఆమె పేరు వదిలేసి రవీనా టాండన్ పేరును ఎన్నుకున్నారట. "నా పేరు సుతిమెత్తగా అత్తరులాగా కమ్మగా, పరిమళ భరితంగా; నా ముఖం అందంగా, చిరునవ్వులు చిందుతూ వుంటుందని నన్ను ఎన్నుకున్నారు" అని ధీమాగా చెప్పుకుంది రవీనా టాండన్. ఆమె మనసు కూడా సుతిమెత్తనలా వుంది - పారితోషికం విషయంలో సర్దుక పోయింది.

ఆమ్లవర్షం

ఉత్తర అమెరికా, ఐరోపా దేశాలలో ఆమ్లవర్షం సర్వ సాధారణమై పోయింది. కార్లు, ఫ్యాక్టరీలు, విద్యుత్ కేంద్రాలు వదిలే పొగకు వాతావరణ కాలుష్యం పెరిగిపోయి వాటిలోని యాసిడ్‌లు వర్షపు నీటితో కలిసి భూమి మీదకు తిరిగి వస్తున్నాయి.

ప్రపంచ సంపన్న భారతీయుడు

ప్రపంచం మొత్తం మీద అతి సంపన్న భారతీయుడుగా లక్ష్మీ మిట్టల్ అనే ఇంగ్లాండు వాసి గుర్తింపు పొందాడు. ఇంగ్లండ్ మహారాణి కంటె అరెంతలు అధిక సంపన్నుడట అయన. హిందుజాలు, స్వరాజ్‌పాల్ వంటి ప్రవాస భారతీయ కుబేరులను తలదన్నేలా ఎదిగిపోయిన ఇతగాడి వ్యాపారం - స్టీలు తయారీ! 1976లో కలకత్తా నుండి ఇండోనేషియా వెళ్లి అక్కడొక స్టీలు కర్మాగారం స్థాపించడంతో ఇతని వ్యాపార ప్రస్థానం ప్రారంభమైంది. ఇస్పాత్ ఇంటర్నేషనల్ అనే ఇతని సంస్థ కజకస్థాన్, మెక్సికో, కెనడా, అమెరికా వంటి దేశాలలో లిక్విడ్‌స్టీలు కర్మాగారాలను నిర్వహిస్తున్నది. ఈ కంపెనీ ఆస్తుల విలువ 22 వేల కోట్లు! వార్షికాదాయం పదివేల కోట్ల రూపాయలు! నష్టాల వూబిలో వున్న ప్రభుత్వ స్టీలు ఫ్యాక్టరీలను కారుచౌకగా కొనేసి, తనదైన అద్భుత టెక్నాలజీతో వాటిని లాభాల బాటలోకి మళ్లించడం ఇతనికి వెన్నతో పెట్టిన విద్య! ఇతగాడు మన స్టీలు ఫ్యాక్టరీల వైపు కూడా ఒక చూపు చూస్తే బాగుణ్ను!

ఇంటిపన్ను - ఇంతేసంగతులు!

దేముడిచ్చిన భూమికి శిస్తేల రైతన్నా? అని అలనాడు అన్నగారు ఆవేశపడి, ఆంధ్రాలో భూమి శిస్తును రద్దు చేసిన చందాన ఇటివల అకాలీదళ్ ప్రభుత్వం పంజాబ్‌లో ఇంటిపన్నును మెడపట్టి గెంటేసింది. ఈ రద్దు వల్ల ప్రభుత్వ ఖజానాకు 27 కోట్ల మేరకు చిల్లి పడుతుంది. ఐతేనేం - ఈ సమ్మోహనాస్త్రంతో ఓటు బ్యాంకుల్ని కొల్లగొట్ట వచ్చునని అకాలీయుల ఆశ! పంజాబ్‌లో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి! అందుకే పట్టణ ప్రజలపై ఈ అకా(లీ)ల వరాల వర్షం!

కల్లోలం రేపిన కన్నడ నవల

'ధర్మకరణ' అనే కన్నడ నవలపై ఇటివల కర్నాటకలో కల్లోలం చెలరేగింది. వీరశైవ మత ప్రవక్త బసవేశ్వరుడి గురించి, అతని సోదరి అక్కనాగమ్మ గురించి అభ్యంతరకరమైన అంశాలున్నా యంటూ లింగాయత్‌లు (వీరశైవులు) ఈ నవలపై కత్తి దూశారు. కర్నాటక రాజకీయాలలో లింగాయత్‌లది కీలక పాత్ర కావడంతో కర్నాటక ప్రభుత్వం ఈ నవలను నిషేధించి, దాని ప్రతులను స్వాధీనం చేసుకున్నది. అయితే 1996కి ఉత్తమ నవలగా కర్నాటక సాహిత్య అకాడమీ దీనిని ఎంపిక చేసింది! దీని రచయిత ప్రొఫెసర్ నారాయణ 28 ఏళ్లు వీరశైవంపై పరిశోధన చేసి ఈ నవల రాశాట! ఇంతకీ ఆయన కూడా వీరశైవుడే! ఈ నవలా నిషేధంపై కన్నడ మేధావులు మండి పడుతున్నారు!

నేటిభారతం

సంకలనం

తిరుమూరు సుధాకరరెడ్డి

స్వదేశీ ఆకాశం!

మన ఆకాశ వీధులను విదేశీ విమాన సంస్థలకు అమ్మడానికి అంగీకరించబోమని ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం తెగేసి చెప్పేసింది. ఫలితంగా టాటా - సింగపూర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ కంపెనీలు 2400 కోట్లతో సంయుక్తంగా తలపెట్టిన విమాన సేవల ప్రాజెక్టు రద్దయి పోయింది - 30 విమానాలను కొత్తగా ప్రవేశ పెడతామని, ఇండియన్ ఎయిర్‌లైన్స్ రంగంలో విప్లవం తెస్తామని టాటాలు ప్రభుత్వాన్ని ప్రలోభ పెడుతూ వచ్చారు. కానీ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి సి.ఎం. ఇబ్రహీం ముందు వారి పప్పులుడకలేదు. స్వదేశీ విమాన సర్వీసులను విదేశీ సంస్థలకు ఇప్పటి వరకు ఏ దేశమూ అప్పగించలేదట! మనకెందుకా చెడ్డపేరు?

కన్యత్వ పరీక్షలు

మధ్యప్రదేశ్ ప్రభుత్వం 'కన్యత్వ పరీక్షల' నుడి గుండంలో మరోమారు చిక్కుకొంది. ఆమధ్య రాయ్‌పూర్ డి.కె. హాస్పిటల్‌లో 24 మంది నూతన నర్సులపై జరిగిన కన్యత్వ పరీక్షలు ఆ రాష్ట్రాన్ని ఒక వూపు వూపాయి. దీనిపై దర్యాప్తు జరిగింది. నివేదికలు వచ్చాయి. కానీ ఎవరికీ ఏ దెబ్బా తగల్లేదు. ఆ అలుసుతో కాబోలు - డాక్టర్ల స్థానంలో పోలీసులు కూడా కన్యత్వ పరీక్షలకు కంకణం కట్టుకొన్నారు - ఎక్కడో ఎవరిదో ఒక మృత శిశువు చెత్త కుండీలో పోలీసుల

కొరవ 9 పేజీలో

శ్రీ భారతి జూనియర్ కళాశాల

(ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థ) రామలింగాపురం, నెల్లూరు.Ph: 29592

ఈ విద్యా సంవత్సరం మా కళాశాలలో శిక్షణ పొంది జరుగబోయే పరీక్షలకు హాజరయ్యే జూనియర్ మరియు సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు సర్వోత్తమ విజయాన్ని హృదయ పూర్వకంగా ఆకాంక్షిస్తున్నాము.

1997-98 విద్యాసంవత్సరము నుండి టౌన్‌హాల్ సెంటర్‌లో బాలికలకు ప్రత్యేకముగా

శ్రీ భారతి మహిళా కళాశాల ప్రారంభించబడును

జి. సుబ్బారెడ్డి
కరస్పాండెంట్. PH : 28891

గమనిక : బాలికలకు కోవూరు మరియు నెల్లూరు లోని అన్ని ప్రాంతముల నుండి వ్యాన్ సౌకర్యము కలదు.

కె. శ్రీనివాసులు రెడ్డి
ప్రిన్సిపాల్. PH : 23301

నడివీధిలో పాతరేస్తే తప్ప ఈ ఇంజనీర్ల బుద్ధి మారదు!

రోడ్లమంత్రి శ్రీ ఎస్వీ సుబ్బారెడ్డి మొన్నొక రోజు నెల్లూరుకు వచ్చి ఆర్ అండ్ బి ఇంజనీర్లకు హితోపదేశం చేసి వెళ్లారు. ఆ సత్య వాక్యాలు (అసత్య వాక్యాలు కాదండోయ్) దిన పత్రికలలో చదువుతుంటే జన్మతరించి పోయిన ఫీలింగ్ కల్గిందంటే నమ్మండి! "పని బాగా చేయండి; నాసిరకం రాళ్లు రప్పలు వాడవద్దు; కాంట్రాక్టర్లు చెప్పిన మాట వినకుంటే చర్య తీసుకోండి; రోడ్లు బాగా వేయండి; అభివృద్ధి జరిగింది నేటికు గుర్తు రోడ్లే కాబట్టి మీమీద చాలా బాధ్యత వుంది..." ఇదీ మంత్రి గారి హితోపదేశ సారం, సారాంశం? పులి ఎదురుగా నిలబడి, "నాన్ వెజిటేరియన్ తినడం తప్పమ్మా, రేపటి నుంచి నువ్వు వెజిటేరియన్‌గా మారిపోయి, ఆకులలములు తిని బ్రతుకు, అందరూ మెచ్చుకొంటారు" అని బోధించి నట్లుంది, మంత్రిగారి ప్రసంగం.

నెల్లూరు ఆర్‌అండ్‌బి అధికారులెమిటి, రోడ్లు సక్రమంగా వేయించండమేమిటి? స్వాహా సాంప్రదాయం మంట గలిసిపోదూ? అవినీతి వ్రతం భిద్రమై పోదూ?

క్వారీలలో అడుగు బొడుగు ఏరి; కాలితో గట్టిగా తొక్కితే పిండై పోయే రాళ్లు తెప్పించి; చూపుకు తారు డబ్బాలు అక్కడక్కడా ప్రదర్శనకు పెట్టి; మర్ది ఆయిల్‌తో మిశ్రమం చేసి; వేసిన వారం లోపల రోడ్డు ఆనవాలు కన్పడకుండా చేసే విద్యలో మహా గొప్ప ప్రావీణ్యం సంపాదించిన ఘనులు మన ఇంజనీర్లు; మబ్బుల్లో నీటి వాసన వస్తే, నేలమీద రోడ్డు కరిగి, ఆ నీటిని

సణుగుడు

నెల్లూరు బైపాస్ రోడ్డును మళ్లీ నాశనం చేసేస్తున్నారు; మంత్రి హితోక్తులు చెవిటి ముందు శంఖూదినట్లే!

డోలేంద్ర

నిల్వ చేయడానికి గోతులు వాటంతట అవిగా ఏర్పడేటట్లు చేయడంలో వారికి వారేసాటి. ఆ విషయంలో వారికి లేరు మరొకరు పోటి! రెండు పూటలా అన్నం తింటే వంటికి పట్టదు వారికి; ఒక పూటైనా కాంట్రాక్టర్లు విసిరేసే లంచాల అమేధ్యం గతికితేనే వారికి తృప్తి. వారి పంట్లో నరనరం అవినీతి పాపాణంతో నిండి వుంటాయి.

నేను చెప్పే మాటల్లో అతిశయోక్తి వుందను కొంటే – రామమూర్తి నగర్ నుంచి బాలాజీ నగర్ కూడలి వరకు ఒకసారి చూచిరండి! కనీసం చూపుకు కూడా తారు పూయలేదు ఆ రోడ్డుపైన; పంకర టింకర కంకర రాళ్లతో రోడ్డు పరిచారు; పట్టుమని పదిరోజులు కాకమునుపే ఆ రాళ్లు లేచిపోయాయి; గుంటలు తిరిగి ప్రత్యక్ష మయ్యాయి. గోడకు పెయింట్ వేసినట్లు, క్రింద రాళ్లు పరచి పైన తారు స్ప్రే చేయడంతో అది ఎండకి కరిగిపోయి రోడ్డు నాశనమై పోయింది.

లంచాల అమేధ్యాన్ని అమృతం వలె జుర్రుకొనే నీచత్వం ఇంజనీర్లలో లేకుంటే – ఆ కాంట్రాక్టరెవరో గాని ఈ రోడ్డు ఇట్లా వేయగలడా? ఎన్ని సంవత్సరాల ప్రయత్నం బైపాస్ రోడ్డు నిర్మాణం? టౌన్‌లో ట్రాఫిక్‌కు అది ఎంత అవసరం? ఎన్ని కోట్లు ఖర్చు చేశారు దానిపైన? అది అధ్వాన్నంగా వుండడంతో లారీలన్నీ టౌన్‌లోకి వచ్చి ఎన్ని నిండు ప్రాణాలు పైర్ల క్రింద మాంసం ముద్దలుగా నలిగి పోతున్నాయి? ఆ ఇంజనీర్లు మనిషి జన్మ ఎత్తి వుంటే; పశువులో, పందులో కాకుండా వుంటే – ఇప్పుడు కూడా ఆ రోడ్డును అంత నిస్సిగ్గుగా, నిర్భయంగా పాడు చేస్తారా? ఇటువంటి దగుల్బాజీలకా మంత్రి హితోపదేశం చేసేది?

వీరికి మాటలతో బుద్ధిరాదు; గడ్డిమేసే జాతికి వలె దెబ్బతో మనసు మారదు; ప్రజలలో చైతన్యం వచ్చి, ఏ రోడ్డులో అయితే కంకర, తారు మాయం చేసి, బిల్లులు దిగమ్రింగు

కొరవ 9 పేజీలో



నెల్లూరు జిల్లా వెలమ సంఘం మహాసభలో జిల్లా అధ్యక్షుడు పురిణి శ్రీనివాసులు; రాష్ట్ర అధ్యక్షుడు పాండు రంగారావు, కోగిలి చిట్టిబాబు, రామయ్య

దాసరి నారాయణ రావు దళితప్రేమికుడా, హవ్వ!

"ఒసేయ్... రాములమ్మ" చిత్రం విషయంలో దాసరి నారాయణ రావు చేస్తున్న గలభా చూస్తుంటే ఆయన కేమైనా భూతకం పట్టిందా? భూత వైద్యుడి అవసరం ఎదైనా వుందా అన్న అనుమానం కల్గుతూంది.

ఫ్యూడల్ దొరల దురాగతాలు; వారి గడిలలో దాసీజనంపై జరిగే దౌష్ట్యాలు; పోలీసు యంత్రాంగం దొరల దేవిడీలతో కావలి కుక్కల చందంగా ప్రవర్తించడం; వారి రౌడీజనం జరిపిన అరాచకాలు; వాటిపై జనం తిరుగుబాటు వంటి అంశాలపై ఇప్పటికే లెక్కకు మించిన చిత్రాలు వచ్చాయి. ఆనాటి వాతావరణాన్ని, వాస్తవ పరిస్థితులను కళ్లకు కట్టిన 'దాని' వంటి సినిమాలు చాలానే వచ్చాయి. ఒసేయ్... రాములమ్మ, కేవలం కమర్షియల్ జిమ్మిక్కుల చచ్చు సినిమా. ఆనాటి ఫ్యూడల్ వ్యవస్థ వికృత రూపాన్ని ప్రేక్షకుల మనసులకు హత్తుకొనేటట్లు రెచ్చగొట్టి కాసులు జవురు కొందామనుకునే కుళ్లుబుద్ధి మాత్రమే ఈ చిత్రంలోని ప్రతి సన్నివేశంలో, కొట్టొచ్చినట్లు కన్పిస్తాయి. అదేమి సామాజిక సంస్కరణ లక్ష్యంగా కల్గిన ఉదాత్త సినిమా కాదు; కళాత్మక విలువలు కల్గిన ఆర్ట్ ఫిలిం కాదు; అణగారిన ప్రజల కడగండ్ల పట్ల జాలి కల్గిన సబ్జెక్ట్ కానేకాదు; సామాజిక జీవన వాస్తవాలపై చైతన్యం తెచ్చి ప్రజలను విప్లవోన్ముఖులను చేయడం లక్ష్యించినదీ కాదు. ఆర్. నారాయణ మూర్తి పంటి వారు విప్లవ చిత్రాల పేరుతో కోట్లు గడిస్తుండడం చూసి, కన్నుకుట్టి, ఆ కాసులు తానూ జవురు కోవడానికి దురాశపడి, తీసిన చిత్రం మాత్రమే.

ఇటువంటి ఫక్తు వ్యాపార చిత్రం కోసం దాసరి నారాయణ రావు చేస్తున్న ఆగం చాలా అభ్యంతరకరంగా వుంది. ఆ సినిమాను ఎవరు విమర్శించినా వారంతా దళిత ద్రోహులని చిత్రించ డానికి పూనుకొంటున్నా రాయన. అసలు దళిత శబ్దానికి అర్థం, నిర్వచనం తెలిసి మాట్లాడే మాటలా అవి? దళితుల పట్ల దాసరికి వున్న ప్రేమ ఏమిటి? ఎప్పుడు, ఎక్కడ, ఏ రీతిలో దాన్ని రుజువు చేసుకున్నా రాయన? ఒక దళిత స్త్రీపై జరిగిన అత్యాచారం కథగా సినిమా తీసినంత మాత్రాన దళిత సేవకుడై పోయాడా? ఆయన నేతృత్వం వహించే కాపు కులం దళిత కోవలోకి వస్తుందా? సంపదలో, రాజకీయాధి కారంలో, భూస్వామిక పెత్తనంలో, సాంఘిక హోదాలో,

వ్యాపారం కోసం ఎంత ఆగం?

కొరవ 9 పేజీలో

రొమాన్స్ డాక్టర్ ఇచ్చే మందు



స్టూడియోలో పనిచేసి, చేసి అలసిన శరీరానికి ఒక బాయ్ ఫ్రెండ్ నుంచి కాసింత రొమాన్స్ దొరికితే ఎంతో రిలీఫ్ లభిస్తుంది నాకు. డాక్టర్లు ఇచ్చే మందు పంటిదే నా దృష్టిలో రొమాన్స్. అక్షయ్ అటుపంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ పంటివాడు. నన్ను అలసట నుంచి సేద దీరుస్తుంటాడు. ఇందులో ఆశ్చర్య పడాల్సిందేమీ లేదని తేల్చి చెప్పేసింది – రవీనా టాండన్ ఫిల్మ్‌ఫేర్ ప్రతినిధితో.

భూమి బ్రద్దలౌతుందా?

భూమిపై జీవరాశి ఉనికిని ప్రాణాధారం సూర్యరశ్మి. సూర్యుడి నుండి వచ్చే వేడితోనే మనమంతా జీవిస్తున్నాం. సూర్యగోళం లోపల హైడ్రోజన్ గ్యాస్‌ను, హీలియం గ్యాస్‌గా మార్చే ప్రక్రియ నిరంతరాయంగా జరుగుతుంటుంది. ఆ గోళంపై హైడ్రోజన్ వాయువు అంతరిస్తే - సూర్యగోళం కూలి పోయి తగిలి పోతుంది. ఆ విస్ఫోటనం ధాటికి భూమి బద్దలై, పొడిపొడిగా రాలిపోతుంది. సమస్త జీవరాశులూ అంతరించి పోతాయి. అయితే ఈ మహా ప్రళయం 50 వేల లక్షల (500 కోట్ల) సంవత్సరాల తర్వాత జరుగుతుందట; అందుపల్ల మనం భయపడ వసరం లేదు.

***

"రాత్రిళ్లు నిద్ర పట్టడం లేదుసార్! నిద్ర లేకపోతే సుఖమేముంది? "డాక్టర్ ముందు వాపోయాడొక పేషంట్

"ఐతే రాత్రికి మీ పక్కలోకి ఓ అందమైన అమ్మాయిని బుక్‌చేసుకోండి" సలహా యిచ్చాడు డాక్టర్.

"అప్పుడు సుఖనిద్ర వొస్తుందా?" పేషంట్ సందేహం.

"నిద్రపట్టక పోవడమే సుఖమనిపిస్తుంది అప్పుడు" డాక్టర్ సమాధానం!

***

"ఆ మందులు పని చేయాలంటే అందుకు నీ కండపుష్టి కూడా కారణం సుమా!" డాక్టరు గారు హితబు ఇచ్చారు.

మీ బిల్లు పేపెటప్పుడు ఆ కండపుష్టిని కాస్త గుర్తుంచుకోండి" పేషంట్ హర్షింగ్ ఇచ్చారు.

వారంవారం బంగారం

ఎసిఎన్ ఛానల్ ప్రేక్షకులకు 'సువర్ణ' అవకాశం!

ఈ కూపన్‌లో ప్రచురించిన ప్రశ్నకు సమాధానం తెల్పి, కూపన్ కత్తిరించి మే 30 తేది లోగా ఎసిఎన్ గోల్డ్ బాక్స్‌లో వేయండి; ఐదు గ్రాముల బంగారు చైన్ బహుమతిగా గెల్చుకోండి. తే 4.5.1997 ది మేము ప్రసారం చేసిన డాక్టర్ డాక్టర్ కార్యక్రమంలో డాక్టర్‌గారు ఎవరు?

సమాధానం కూపన్ నంబరు – 1

పేరు: .....

చిరునామా: .....

.....

వారం వారం బంగారం స్పాన్సరర్: గోల్డ్ ప్యాలెస్

జైన్ దేవాలయం ఎదురుగా, మండపాల వీధి, నెల్లూరు

మీ స్వప్నాలకు, ఆశలకు ప్రతిరూపం - ఆశయాల ప్రతిబింబం - "కృపాంజలి"

కృపాంజలి

చిట్స్ & ఫైనాన్స్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ప్రై లిమిటెడ్

15-718, రాజీవ్ గాంధీ రోడ్డు, జెమ్స్‌గార్డెన్, అత్తకూరు బస్టాండు దగ్గర, నెల్లూరు

మా సంస్థ అందించు వివిధ రకముల చిట్ గ్రూప్‌లు

నెం.	చిట్ విలువ	నెలలు	సభ్యులు	నెలసరి చందా
1.	10,000	25	25	400
2.	10,000	20	20	500
3.	15,000	20	20	750
4.	25,000	20	20	1250
5.	50,000	25	25	2000
6.	1,00,000	40	40	2500
7.	1,00,000	25	25	4000

మీ నమ్మకమైన నేస్తం - కృపాంజలి

ఫ్యాషన్ ప్రపంచ ప్రియులకు, నేటి యువతకు, మేటి నారీమణులకు అద్భుత అవకాశం

N.V. REDDY FASHION CARE

క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ఎదురుగా, ఆచారివీధి, నెల్లూరు-1

మీరు కోరుకున్న అన్ని రకములైన డ్రస్సింగ్ డిస్కౌంట్ రేట్లలో స్టిచ్చింగ్‌చేసి 24 గంటలలో ఇవ్వబడును.

మీరు కోరుకునే అన్ని ఫ్యాషన్స్‌ను క్లాసుల ద్వారా మీకు అందించాలని మా ఆకాంక్ష. మేము నిర్వహించు క్లాసులకు మీరు వచ్చి అన్ని రకములైన మోడర్న్ డిజైన్స్, లేడీస్ టైలరింగ్ ద్వారా మీరొక అద్భుతమైన డిజైనింగ్ నేర్చుకోవచ్చు. మా క్లాసులు ఎప్పుడు ప్రారంభమగునది స్వయంగా వచ్చి తెలుసుకోవచ్చును. మా ఫ్యాషన్ కేర్‌నందు పెయింటింగ్ క్లాసులు కూడా ప్రారంభించుచున్నాము. మా వద్ద బ్లౌజెస్, గాగ్రాచోళీస్, చుడిదార్స్, మిడ్డీస్, నైటీస్, నైట్ సూట్స్ మొదలగున్నవి ఫ్యాషన్ డిజైన్లలో లభించును.

పోలీసులపై తిరగబడితే లాఠీ విసరడం తప్పా?

మద్య నిషేధ ఉద్యమకారులపై జరిగిన పోలీసు జులుం కేవలం అల్లర్లు అణచడమేనని; ఆ మాత్రం కఠినత్వం లేకుంటే అరాచకం తాండవించేదని ఎస్‌పిగారి అభిప్రాయం.

ఏప్రిల్ 15 తేది మద్యం పెండర్ల సందర్భంగా పోలీసు లాఠీఛార్జి చేసేందుకు దారితీసిన పరిస్థితులు, ఉద్యమ కారుల వైఖరిపై ఎస్‌పీ శ్రీ పూర్ణచంద్ర రావు 'జమీన్‌రైతు ప్రతినిధి'తో గంటన్నరకు పైగా మనసు విప్పి మాట్లాడారు. ఈ సంఘటనపై ఎంత విస్తృతమైన విమర్శల వర్షం కురిసిందో అందరికీ తెలిసిన సంగతే. అన్ని పార్టీల నాయకులూ ఎస్‌పిని పేరు పెట్టి నిందించారు. అయినా ఆయన ఇప్పటి వరకు నోరు విప్పలేదు; అన్ని తిట్లు, ఫిర్యాదులను మౌనంగా భరించారు. ఆయన దీనిపై తన వివరణ పత్రికల కివ్వడం ఇదే ప్రథమం. ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగమైన పోలీసులను ప్రజలు సరిగ్గా అర్థం చేసుకోవడం లేదన్నది ఆయన వాదన. 15 తేది నెల్లూరు టౌన్‌లో ఎమ్మార్వో 144వ సెక్షన్ విధించారు. దాన్ని ధిక్కరించిన ఉద్యమ కారులను అరెస్ట్ చేయడం పోలీసుల విధి. ఆ పని చేయబోయిన పోలీసులపై తిరగబడితే ఏమి చేయాలి అని ప్రశ్నించారు ఎస్‌పి గారు?

ఫత్తేఖాన్ పేట సెంటర్‌లో టౌన్ డిఎస్పీ వెంకటేశ్వర్లు రెడ్డిని ఉద్యమకారులు క్రోసి వేయడంతో పాటు; మరో కానిస్టేబుల్‌పై మద్య వ్యతిరేక సమన్వయ సమితి నాయకుడు డాక్టర్ విజయకుమార్ చేయి చేసుకొన్నారు. ఆ పరిస్థితిలో పోలీసులు గమ్ము నుండిపోయి పుంటే అసమర్థులని నిందించే వారు. పైపైకి త్రోసుక వస్తున్న వారికి గట్టిగా ఎదురు నిలబడి, నిలపరంతో అహింసుప హింసాకాండ అని తితుతున్నారు. సమన్వయ సమితి నాయకులు పెండర్ల కార్యక్రమాన్ని ఎట్టి పరిస్థితులలోనూ జరగ నివ్వబోమని భీకర పత్రికా ప్రకటనలు చేసారు. ఆనాటి కార్యక్రమానికి వేలాది మంది తరలి వస్తారన్నారు. 1992లో ఇదే ప్రకారం మూకుమ్మడిగా తరలివచ్చి మద్యం పెండర్లను తాపేసిన చరిత్ర ఉంది. ఈ దశలో పెండర్లను సజావుగా జరిపించే బాధ్యత జిల్లా యంత్రాంగంపై మోపింది ప్రభుత్వం. దాన్ని అమలు జరపడం మా బాధ్యత. అందులో విఫలమైతే మళ్లీ పోలీస్‌నే నిందిస్తారు. ఉద్యమ కారులపై పోలీసుకేమీ కోపం లేదు. అప్పటికి చాలా సహనం వహించాం. ఉద్యమం అదుపు తప్పిపోకుండా చూడడానికి, గొడవలు శృతిమించ కుండా ఆపడానికి ఎక్కడి కక్కడ అన్ని పార్టీల నాయకులనూ అరెస్ట్ చేశాం; శాంతి భద్రతల సమస్య ఉత్పన్నం కాకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నాం. మా దృష్టి అంతా పెండర్లు సజావుగా జరిపించడం పైనే కేంద్రీకృతమైనాం. ఉద్యమ కారులను హింసించడం మాకు ఆనందమా అని అడిగా రాయన.

పెండర్లను అర్థంకొనే కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహిస్తామని ఏ పార్టీ నాయకులూ ముందుగా చెప్పలేదు పైగా పెండర్ బాక్సుల్లో యాసిడ్ పోస్తామని, పెండర్లు చించేస్తామని బెదిరిస్తూ పత్రికా ప్రకటనలు చేశారు. అందువల్లే అన్ని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాం. పోలీసులు చట్ట ప్రకారం వ్యవహరించారే తప్ప, ఏ దశలోనూ చట్టం అతిక్రమించ లేదు అన్నారాయన. లాఠీఛార్జి సంఘటనలను ప్రతిబక్కరూ శల్య పరీక్ష చేస్తున్నారని, పోలీసులు చట్టాన్ని అతిక్రమించి వ్యవహరించి ఉంటే పోలీసు మీద ఫిర్యాదు చేసుకోవచ్చని ఎస్పీ స్పష్టంచేసారు. మద్యం షాపులు ప్రారంభ మయ్యాక అక్కడ రేగే గొడవల విషయంలో పోలీసులు ఏ విధంగా వ్యవహరిస్తే బాగుంటుందనే విషయమై పౌరులు సలహాలిస్తే అదే విధంగా పనిచేస్తామని ఎస్పీ ప్రకటించారు.

నేరాలు – దోపిడీల విషయమై జిల్లా పోలీసు యంత్రాంగం నిష్పాక్షికంగా పనిచేయడం వల్ల రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే నెల్లూరు ముందుందని సర్వేల ద్వారా వెల్లడయ్యిందన్నా రాయన. 93-94 సంపత్సరాలలో నెలకు మూడు, నాలుగు దోపిడీలు జరిగినట్లుగానమోదయ్యేవని; తాను ఛార్జి తీసుకొన్న తర్వాత ఎంతో కష్టపడి పనిచేసి నందు వల్ల యీడాదిలో నాలుగవ నెల పూర్తయినా రెండు మాత్రమే కేసులు నమోదయ్యాయని వివరించారు. నేరాలు జరిగిన వెనువెంటనే పోలీసుకు రిపోర్టు చేసే పద్ధతిని ప్రజలు అలవర్చుకొంటే నేరస్తులు త్వరగా దొరికి పోతారని ఎస్పీ అభిప్రాయ పడ్డారు. ఎండా కాలం చీకటి రాత్రుల్లో జిల్లాలో 20 పోలీసు జీపులు బీటు డ్యూటీలో తిరిగే ఏర్పాటు చేస్తున్నామని; మట్కా, బాదం, సింగిల్ నెంబర్ లాటరీలు జిల్లాలో లేకుండా చేయగలిగామని చెప్పారు. పోలీసు సిబ్బంది చేత బాగా పనిచేయించడంతో పాటు వారి సంక్షేమానికి చాలా చర్యలు తీసుకొన్నట్లు చెప్పారు. టౌన్‌లో పోలీస్ గ్యాస్ ఏజన్సీ, పోలీసుల పిల్లల కో-ఎడ్యుకేషన్ స్కూల్ ప్రారంభించా మని; జన్మభూమి కార్యక్రమంలో జిల్లాలో వివిధ స్థాయిల్లో భవన నిర్మాణాలు పూర్తి చేయడంతో పాటు, పలు పోలీస్ లైన్ల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. నిజాయితీగా పనిచేసే అధికారులను ప్రోత్సహించి హృదయ వైశాల్యం, అలవాటు ఈ జిల్లాలో కనపడడం లేదని మంచి చేసినా ఏదో ఒకచోట జరిగే తప్పులతో పోలీసులను ఆడిపోసు కోవడం మామూలయ్యిందని బాధపడుతూ – భాగీ దుస్తులు ధరించాక విమర్శలు తప్పవేమోనన్న విరక్తి వ్యక్తం చేసారాయన.

ఇల్లు అమ్మబడును

స్టోవ్‌హౌస్ పేట, ప్రకాష్‌నగర్ నందు 50 అంకణాల స్థలంలో, 40 అంకణాల కట్టుబడి గల ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్రదించండి. మదార్ శ్రీనివాసరావు 6/21, ప్రకాష్‌నగర్, పప్పుల వీధి, స్టోన్‌హౌస్ పేట, నెల్లూరు

సమ్మర్ క్లాసెస్

బేకరి, కుకరీ, జూస్ తయారీ మరియు పెయింటింగ్ నందు శిక్షణ ఇవ్వబడును. క్లాసులు మే 4వ తేది నుండి ప్రారంభం.

చిరునామాకు

డోర్ నెం.27-1/845, సిపిఎం ఆఫీస్ వెనుక వీధి, బాలాజీ నగర్, నెల్లూరు - 2

క్యాన్సర్ అని భయపడి తిరుపతి వెళ్లిన శ్రీదేవి



తన కడుపులో బిడ్డ పెరుగుతూందని తెలియగానే ముందు - ఆ కదలికలు క్యాన్సర్ ఫలితమని హడలి పోయింది శ్రీదేవి. తన బరువు క్రమంగా పెరుగుతున్నట్లు అన్పించడంతో ఒక రోజు లేడీ డాక్టర్ దగ్గరకు పరుగెత్తిందట శ్రీదేవి. ఆ డాక్టరు ఆమెకు డైట్ క్యాప్సూల్స్ ఇచ్చి మరింత ఎక్కువ ఎక్సర్‌సైజ్ చేయమన్నదట. ఒకరోజు మసాజ్ చేయించు కొంటున్నప్పుడు కడుపు మీద గట్టిగా పత్తిడి పడడం భరించలేక బాధతో విలవిల లాడిపోయింది. దానితో తనకు క్యాన్సర్ అనిభయపడి, అర్జెంట్‌గా తిరుపతికి వెళ్లి, భగవంతుడు నన్ను క్యాన్సర్ బారి నుంచి రక్షిస్తే మాంసాహారం మానేస్తానని మొక్కు కున్నదట శ్రీదేవి. మద్రాసుకు తిరిగి వచ్చిన తర్వాత ఆమె అత్తకు విషయం చెప్తే - ఆమె పళ్లంతా తడిమి చూసి, పిచ్చిదానా నువ్వు గర్భవతి విప్పుడు. అని చెప్పించట. అప్పుడే డాక్టర్ దగ్గరకు పరుగెడితే - 4 నెలల గర్భమని తేలింది. అబార్షన్ అలివి కాదని కూడా చెప్పిందా డాక్టర్. శ్రీదేవి స్నేహితురాలు నీతూకొప్ప చెప్పింది కథ.

రవి అస్తమించని చోటు

ఉత్తర ధ్రువంలో మార్చి నుంచి సెప్టెంబర్ వరకు రాత్రి, పగలు తేడా లేకుండా వెల్తురు వుంటుంది. సూర్యాస్తమయమే వుండదు; అక్టోబరు నుంచి ఫిబ్రవరి వరకు సూర్యుడే కన్పించడు - అంతా చీకటి!

రేడియో జర్మన్ల ఘనత

రేడియో ప్రసారాలను ప్రపంచానికి ప్రసాదించిన పుణ్య పురుషులు జర్మన్లు. 1887లో జర్మనీకి చెందిన హెన్రిచ్ హెర్ట్ రేడియో తరంగాలను సృష్టించాడు. వాటి ఆధారంగా 1901లో ఇటలీకి చెందిన మార్కోని రేడియో తరంగాల ద్వారా మాటలను శబ్దరూపంలో అట్లాంటిక్ సముద్రం మీదుగా ప్రసారం చేశాడు. దాన్ని స్ఫూర్తిగా తీసుకొని 1906 డిసెంబరు 24 తేది అమెరికాలో రేడియో ప్రసారాలు ప్రారంభమైనాయి. ప్రపంచంలో తొలిగా రేడియో కేంద్రం ప్రారంభమైంది న్యూయార్క్‌లో!

వారంవారం బంగారం

ఎసిఎన్ ఛానల్ ప్రేక్షకులకు 'సువర్ణ' అవకాశం!

ఈ కూపన్‌లో ప్రచురించిన ప్రశ్నకు సమాధానం రాసి, కూపన్ కత్తిరించి మే 31 తేది లోగా ఎసిఎన్ గోల్డ్ బాక్స్‌లో వేయండి; ఐదు గ్రాముల బంగారు చైన్ బహుమతిగా గెల్చుకోండి. తే 11.5.1997 ది ఆదివారం ప్రసారమయ్యే తెలుగు సినిమా నిర్మాత ఎవరు?

సమాధానం [ ] కూపన్ నంబరు – 2

పేరు: .....

చిరునామా: .....

.....

వారం వారం బంగారం స్పాన్సరర్: గోల్డ్ పాలెస్
బైపాస్ దేవాలయం ఎదురుగా, మండపాల వీధి, నెల్లూరు

ATTENTION : Graduates & Diploma Holders

Are you looking for career in Computer Industry !

Come & Join ET&T's job oriented courses from A GOVT. OF INDIA ENTERPRISE.

- ☆ Placement assurance for meritorious students.
- ☆ Training by well Experienced Computer Professionals.
- ☆ Certficate from A Govt. of India Enterprise.
- ☆ Well designed course material.
- ☆ More hands on Computer Hours.

Admissions are in progress for

ORACLE, PGDCA, AUTOCAD, UNIX, C&C++, Advanced Diploma in Hardware Maintenance

For further Details Contact at the earliest.

ET&T COMPUTER CENTRE
A Govt. of India Enterprise,
23/1182, 3rd Floor, Shodhan Nagar, Beside R.T.C. Bus-stand, Nellore-3.

VISIT

CCS EXPO '97

By No. 1 Companies at Nellore on

8th, 9th & 10th

Venue :
HOTEL MURALIKRISHNA 70 A/c,
BESIDE LEELAMAHAL, NELLORE.

PRODUCTS ON DISPLAY

- HCL - HP Range of Products
- Motorola Wireles Systems & Pagers
- Nistuka - Enkay KTS. & EPABX`S
- Brother Fax Machines
- Microsys UPS Systems
- METASCAN STD Billing Computers.

Opening Shortly

IBM MAIN FRAMES

(WITH 100% PLACEMENT ASSURANCE)

CCIT Information Technologies

17/386, DANDUVARI STREET, OPP. TOWN HALL, NELLORE. PH. : 331168

కుప్పంగా

టెలిఫోన్ శాప విముక్తి

నెల్లూరు టెలిఫోన్లను దశాబ్ద కాలం పైనుంచి పట్టిపీడిస్తున్న సమస్యల శాపం నుంచి విముక్తి లభించింది. 26 తేది ఉదయం నుంచి ఎలక్ట్రానిక్ ఎక్స్‌ఛేంజి ప్రారంభమైంది. కంప్యూటర్లు కూడా చెడిపోతే మనమేమీ చేయలేముకాని - అవి సక్రమంగా వున్నంత సేపూ రాంగ్ నంబర్లు, క్రాస్ కనెక్షన్లూ, డయల్‌టోన్ కట్‌కాక పోవడం, రెండు నంబర్లు తిప్పగానే ఎంగేజి టోన్ విన్పించడం, నెలలో ఇరవై రోజులు ఫోన్ మూగబోవడం వంటి సమస్యలేవీ వుండవు ఎలక్ట్రానిక్ ఎక్స్‌ఛేంజి పల్ల! పైగా ఎస్టీడి లాక్, మార్నింగ్ అలారం, ఒక ఫోన్‌తో హాట్‌లైన్, సంక్షిప్త నంబర్లతో డయలింగ్, ఒక నంబరు నుంచి ఇంకొక దానికి ఇన్‌కమింగ్ కాల్స్ మార్చుకోవడం, ఒకే నంబరు కల్గిన ఫోన్‌లో ఒకేసారి రెండు ఇన్‌కమింగ్ కాల్స్ మాట్లాడడం, ఎంగేజి వస్తే ఆటోమాటిక్ రీడయిలింగ్ వంటి సదుపాయలన్నీ వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయి.

26 తేది ఉదయం ఎమ్మెల్యే శ్రీమతి పసుపులేటి లక్ష్మి దీనికి రిబ్బను కత్తిరించారు. మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఆనం వివేకానందరెడ్డి అధ్యక్షత వహించారు. టెలిఫోన్స్ జనరల్ మేనేజర్ శ్రీ ఎం.వి. భాస్కరరావు, టిడిఎం గోవిందరాజులు తదితరులు మాట్లాడారు. జెఇ శ్రీ మూలకొండారెడ్డి స్వాగత, వందనాలు చెల్లించారు.

రాజేశ్వరి గుడి దీక్షల విరమణ

నెల్లూరు, దర్గామిట్ట శ్రీరాజ రాజేశ్వరి దేవాలయం నుంచి 14 మంది సిబ్బందిని తొలగిస్తూ దేవాదాయ శాఖ చేసిన ఉత్తర్వును హైకోర్టు సస్పెండ్ చేసింది. దానితో రెండు వారాలకు పై నుంచి గుడి ముందు వారు జరుపు తుండిన రిలే దీక్షలు విరమించారు.

స్పిన్నింగ్ మిల్ మూత

600 మందికి పైగా ఉద్యోగులకు భృతి కల్పిస్తుండిన నెల్లూరు స్పిన్నింగ్ మిల్ మూతపడి పోయింది. వచ్చిపోయే మేనేజింగ్ డైరక్టర్లు మిల్ మూలుగులతో సహా పీల్చేయడం వల్లనే దానికి అకాల మరణం. దేశమంతా స్పిన్నింగ్ మిల్‌ల పరిశ్రమ అత్యద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే - నెల్లూరులో మాత్రం నష్టాలతో మూత పడిందంటే - ఇక దాని లోపల అవినీతి, అసమర్థతల ఎంత విశృంఖలంగా రాజ్యం చేశాయో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పుడైనా 50 లక్షలతో నూలుకొని, కరెంట్ బిల్ చెల్లిస్తే మిల్‌ను లాభదాయకంగా నడప డానికి తగిన యంత్ర పరికరాలన్నీ వున్నాయి. కావలసిందల్లా చిత్తశుద్ధి మాత్రమే. ప్రభుత్వం ఆ పుణ్యం కట్టుకొంటే 600 ఇళ్లలో దీపం వెలిగించిన దౌతుంది.

'క్యాప్స్' క్యాప్ పెట్టింది!

గొర్రెల పేరుతో లక్షల ఆదాయాన్ని ఆరచేతిలో స్వర్గం చందంగా చూపించి, జనం నుంచి దాదాపు 13 కోట్లు దండిన క్యాప్స్ అనబడే కమర్షియల్ అగ్రో ప్రొడక్ట్స్ కంపెనీ ప్రజల నెత్తిన కుచ్చుల టోపీ పెట్టి పలాయనం చిత్తగించింది. భాగస్తుల మధ్య పేచీల కారణంగా తమ కంపెనీ కష్టాల్లో పడిపట్లు నిర్వాహకులు మాయమాటలు చెప్తున్నారు. ఆస్తిపాస్తులు దండిగా వున్నప్పటికీ - ఈ కంపెనీ దగ్గర చాలినన్ని గొర్రెలు మాత్రం లేవు. వచ్చిన డబ్బంతా విలాసాలకు, వేరే వ్యాపారాలకు మళ్లిం చేశారు. ఆ డబ్బు తిరిగి రావడం లేదు కాబట్టి ముందు చెప్పిన ప్రకారం డివిడెండ్ చెల్లించ లేకున్నామని చేతులెత్తేశారు. సిపిఎం కౌన్సిలర్ ఉన్నం బసవయ్య ఒక ప్రక్క, కంపెనీ ఎండి రామభూషణం ఇంకొక ప్రక్క చేరి ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకొంటూ కాలక్షేపం చేస్తున్నారు. చూసేవారికి ఐదంతా డ్రామా లాలె కన్పిస్తుంది. మధ్యలో అమాయక జనం గొర్రెల పేరిట తామే గొర్రెలుగా మారిపోయారు.

నాగార్జున మూత

నాగార్జున జియో గ్రూప్ పేరిట అత్యంత ఆట్టహాసంగా ప్రచారం చేసి, అధిక వడ్డీ ఆశ చూపి, నెల్లూరీయుల నుంచి ఐదు మించు కోటి రూపాయల డిపాజిట్లు దండిన దుగారోడులు దివాలా ప్రకటించారు. ఒక్కరికీ ఒక్క రూపాయి తిరిగి ఇవ్వడం లేదు. ఆ కంపెనీ నిర్వాహకులను, ముఖ్యమైన వ్యక్తులందరినీ పోలీస్ తన అదుపులోకి తీసుకున్నది.

వీరితో పాటు శరవణ ఇన్వెస్ట్‌మెంట్స్ అనే సంస్థ ప్రైతం బోర్డు త్రిప్పేసింది. వారు జనాన్ని ముంచిన మొత్తం పది లక్షలకు పైమాటే!

కేబుల్ టివి చందాలు - అనవసర వివాదాలు!

కేబుల్ టివి చందా రేట్లు అధికంగా వున్నాయని, వాటిని సగానికి తగ్గించాలని వివిధ వర్గాల ప్రజల సంఘాల పేరిట కొందరు అనవసర వివాదాలు సృష్టిస్తున్నారు. డాక్టర్లు, లాయర్ల వంటి మేధావులూ ఈ రగడలో భాగస్వాములు కావడం విచిత్రం.

కేబుల్ టివి అనేది ఒక ప్రైవేటు వ్యాపారం; అది పబ్లిక్ సర్వీసు కాదు; లాభ నష్టాల రహితంగా జనానికి సేవ చేయవలసిన అవసరం లేదు. డాక్టర్ తన సర్వీసుకు ఫీజు ఎట్లా తీసుకొంటాడో, కేబుల్ టివి ఆపరేటర్ అట్లనే చందా తీసుకొంటారు. డాక్టర్ వద్దకు పోయినా, ఫీజు పద్నాలుగు పోయినా పేషంట్లు ఇంకొక డాక్టర్ దగ్గరకు వెళ్తారు; అది ప్రకారం ప్రజలూ తమకు నచ్చితే కేబుల్ టివి కనెక్షన్ వుంచుకోవచ్చు; లేదంటే పడ్డమోవచ్చు. ఒక డాక్టరికి పోటీ క్లినిక్ ప్రారంభించే స్వేచ్ఛ ఇంకొక డాక్టరికి ఎట్లా వుంటుందో, కేబుల్ ఆపరేటర్‌గా మరొకరు వ్యాపారం ప్రారంభించే స్వేచ్ఛ వుంది. అటుపంటప్పుడు ఆపరేటర్ల పైన అధికారుల ద్వారా పత్తిడి తీసుకురావడం, చందా రేట్లు తగ్గించే కుంటి మార్గాలను అనుసరించడం సరైన పద్ధతి కాదు. చందా రేట్లు తగ్గించాలని చెప్పే అధికారం ఏ అధికారికీ లేదు. అది వారి పరిధిలోని అంశం కాదు.

అసలీ రగడ అంతా అనవసరం; ఇవసఫిఎస్ వంటి ఛానల్స్ లేకుండా మామూలు ఛానల్స్ మాత్రమే ఇచ్చే పక్షంలో చందా రేటు సగానికి తగ్గించడానికి తమ కభ్యంతరం లేదంటున్నారు ఆపరేటర్లు.

స్థలం అమ్మబడును
కల్లూరువల్లి హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద 28 అంకణాల ఖాళీ స్థలం అమ్మబడును.
SVS Koteswara Rao,
SVS Marriage Links,
19 Cross, Balaji Ngr, Nellore.

ఇల్లు అమ్మబడును
33 1/3 అంకణముల స్థలంలో 17 అంకణముల కట్టుబడితో ఐదు రూములు వాస్తు ప్రకారము కొత్తగా నిర్మించ బడిన ఇల్లు దర్గామిట్ట, కొండాయ పాళెం గేటు దగ్గర అమ్మబడును, వివరాలకు
Ph: 324322

ఇల్లు అమ్మబడును
నెల్లూరు టౌన్, రామమూర్తి నగర్ తూర్పున బైపాస్ రోడ్డు ప్రక్కన గల 16/1677 నెం. గల 73 అంకణాల స్థలము, అందలి 16 అంకణాల మిద్దె యిల్లు అమ్మబడును. వివరాలకు
V.V. SUBRAHMANYAM
Lecturer
27/1065, Chandramouli Nagar, 13th Lane, Nellore-4

ఎసిఎన్ గోల్డ్‌బాక్స్‌లు ఉండే స్థలాలు
- అప్సర స్వీట్స్, జస్టిస్ అన్సారీ రోడ్, పెద్దబజార్. - డాక్టర్ ఎం. శ్రీధర్ రెడ్డి, కావ్య హోమియో క్లినిక్, మధుర స్వీట్స్ ఎదురుగా, బృందావనం. - అర్చన ట్రేడర్స్, ఉస్మాన్ సాహెబ్ పేట. - నవీన్ అయ్యంగార్ బేకరి, కెవిఆర్ పెట్రోల్ బంకు వద్ద, దర్గామిట్ట. - మారుతి ఆటో టెరాక్స్, బొసోటా కేక్స్ దగ్గర, ట్రంకు రోడ్డు. - శ్రీ వెంకటేశ్వర ఫాన్సీ & ప్రొవిజన్స్, విజయ మహల్ సెంటర్. - ప్రొఫెషనల్ కొరియర్స్, స్వాగత్ లాడ్జి, మద్రాసు బస్టాండ్. - హెచ్‌ఐ ఫ్యాషన్ వేర్, సూపర్ మార్కెట్ వద్ద. - నెల్లూరు ఏజన్సీస్, చిన్నబజారు. - రాశి ఎలక్ట్రానిక్స్, ఎంవి ఆగ్రహారం, దండువారి వీధి. - పుడ్‌ల్యాండ్ ఫర్నిచర్స్, వేదాయ పాళెం. - వెంకటేశ్వర వాచ్ కంపెనీ, గాంధీ బొమ్మ వద్ద.

IMPORTED ఖర్జూరపు పండు, టోకు వ్యాపారము
మద్రాసు హోల్‌సేల్ రేటుకు ఇవ్వబడును. దొరుకుచోటు:
యస్.యం. ట్రేడర్స్
5/554/7, రేణాలవారి వీధి, శ్రీరంగరాజపురం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు-2
Ph: (R) 329203

గత మూడు సంవత్సరాలుగా వనితల మెప్పుపొందుతున్న

షీతల్
హెర్బల్ బ్యూటి పార్లర్
23/1347, నలందా అపార్ట్‌మెంట్ ప్రక్కన, టెక్కెమిట్ట, నెల్లూరు.

ST. GEORGE'S MONTESSORI & E.M. SCHOOL
KOTHUR ROAD, KOVUR.
WANTED
Trained Teachers to Teach Classes from I to V (Preferablly Ladies) and Graduates, who are interested in Teaching with FLUENT ENGLISH can apply.
ADMISSIONS COMMENCE FROM NURSERY to V CLASS. FROM 15-5-97

స్థాపితం : 1977
శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాల
(యలమందయ్య పాఠశాల) ఏ.సి.నగర్, నెల్లూరు.
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తించబడినది)
PLAY CLASS to 10th CLASS తెలుగు మీడియం మరియు ఇంగ్లీషు మీడియం
అడ్మిషన్లు ప్రారంభం : 1-6-97 | క్లాసులు ప్రారంభం : 6-6-97 | హాస్టల్ వసతి కలదు
హెడ్‌మాస్టర్ : K. రాధ కృష్ణయ్య B.A.,B.Ed.. కరస్పాండెంట్ : B. యల్ల మందయ్య B.A.,

స్థాపన : 1993 ఆర్ట్స్, కామర్స్ కోర్సులకు ప్రసిద్ధి గాంచిన ఏకైక సంస్థ ఫోన్ : 329746
సిద్ధార్థ అకాడమి జూనియర్ & డిగ్రీ కళాశాల
ఆంధ్రాబ్యాంక్ భవనం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు - 2.
గత నాలుగు సంవత్సరాలుగా డిస్టింక్షన్లు, ఫస్ట్‌క్లాసులతో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్న సంస్థ.
గత ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో మా విద్యార్థిని "కె. పల్లవి" జిల్లా స్థాయి ర్యాంక్ సాధించడం, ఉత్తమ విద్యార్థి
భోధించు కోర్సులు | ఉపకార వేతనము పొందడం మాకు గర్వకారణము
ఇంటర్మీడియట్ C.E.C., M.E.C., (EM & TM) (జూనియర్ & సీనియర్)
డిగ్రీ బి.కాం. (EM & TM) (3 సంవత్సరాలు)
అడ్మిషన్లు మే 17 నుండి ప్రారంభం
ఇతర కళాశాలలో చదువుతూ వేరేగా వాలి కూడా అభ్యర్థుల ట్యూషన్లకు అవకాశం ఉన్నది
ఫ్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ వి. మాధవరావు M.A.,LL.B., (ఆర్ట్స్ ఫ్రిన్సిపల్, పద్మావతి కాలేజి, నెల్లూరు)

నక్(సి)క జోకులు

- తిరుమూరు సుధాకర రెడ్డి

కమ్యూనిజమూ - ఎలుకలూ!

ఒకనాటి రష్యా అధినేత మిఖాయిల్ గోర్బచేవ్‌ను చూడాలని ఓ రోజున ఒకావిడ వచ్చింది. ఆమెకు గోర్బచేవ్ దర్శనం లభించింది. "ఏంకావాలని?" అడిగాడు గోర్బచేవ్. "కమ్యూనిజాన్ని కనిపెట్టిందెవరు? లెనిన్‌నా? స్టాలిన్? ఈ ప్రశ్నకు సమాధానం కావాలి" ఆ మహిళ అడిగింది.

"పొలిటిసియనే" అన్నాడు గోర్బచేవ్. "అదీ సంగతి! సైంటిస్ట్ మాత్రమే అయితే ముందుగా చాన్సిలుకలపై ప్రయోగించి వుండేవాడు!" అంటూ తనలో తాను సమాధాన పడించాడు!

ఒక పిసినారి పల్లెటూరు సామి వైద్యం కోసం తన భార్యను డాక్టరు వద్దకు తీసుకొచ్చాడు. ఆ పిసినారి ఘనత తెలిసిన ఆ డాక్టరు అన ఫీజు విషయం ముందుగానే ప్రస్తావించి చూశాడు.

"నాభార్యను బతికించినా లేదా చంపినా నీఫీజు మాత్రం ఎగొట్టన్లే!" అన్నాడు ఆ లుబ్ధాగ్రేసర చక్రవర్తి ! ఆ డాక్టర్ ఎంత ప్రయత్నించినా అతని భార్య ప్రాణం కాపాడలేక పోయాడు. ఆ తర్వాత చాలాసేపటిగా తన ఫీజు గురించి అడిగాడు " నువ్వు నా భార్యను బతికించావా?"

"లేదు"

"పోనీ చంపావా?"

"లేనేలేదు" కోపంగా అరిచాడు డాక్టర్

"అలాగైతే, నీకు నేను ఫీజు ఇవ్వాల్సిన పనేలేదు పో" శాంతంగా అన్నాడు పిసినారి పేరయ్య!

***

"ఫీజు కింద నువ్విచ్చిన చెక్కు తిరిగొచ్చింది"

పేషంట్‌పై విరుచుక పడ్డాడు డాక్టర్.

"మరి నా జబ్బు కూడా తిరిగొచ్చిందిగా?"

తాపీగా సమాధానం చెప్పాడు పేషంట్.

మనీషా పెరిగింది ఇండియాలోనే...

మనీషా కొయిరాలా నేపాలి అమ్మాయి అయినా, చిన్నప్పట్నుంచి ఇండియాలోనే పెరిగింది. మనీషా బాల్యం బెనారస్‌లో గడిచిందట. ఢిల్లీలో ఒక బాయ్‌ఫ్రెండు కూడా ఉండేవాడట. ఇటీవల నేపాల్‌లో ఒక ఫంక్షన్‌లో పాల్గొనను వెళ్లిన మనీషాను పత్రికల వాళ్లు పట్టుకొని నీవు ఏదేశానికి చెందిన అమ్మాయివో తెల్సి చెప్పమన్నారట. దానికి మనీషా నవ్వుతూ 'నేను ఇద్దరు తల్లుల ముద్దు బిడ్డని' తెలివిగా సమాధానం చెప్పి తబ్బిబు కొప్పడట.

ఆడపడచుల కంట కన్నీరొలికించే ఆడబ్రతుకు

కన్నీ మహిళల సమస్యల మీద కథల్ని తెరపని పసిగ్రుడ్డు దశలోనే చెప్పేవాళ్లా చాలా సినిమాలే వచ్చాయి. కాని ఆడపిల్ల అనే ఏహ్యభావంతో



మహేశ్వరి

ఇంత సున్నితంగా, స్పష్టంగా, కర్కశంగా ప్రాణం తీసే హృదయం స్పృజనాత్మకంగా ఒక మహిళా సాంఘిక లేని మనుషుల కథ. తమిళనాడులోని



రాజశ్రీ

దుర్మార్గాన్ని కళ్ల ముందు నిల్చిన సెల్యులాయిడ్ పొయిట్రి మరొకటి లేదనడం నిజం.

'ఆడ బ్రతుకు' సినిమా.

ఒక కుగ్రామంలో సభ్య ప్రపంచం నివ్వెర పోయేలా జరుగుతున్న దారుణమైన మహిళా శిశు హత్యాకాండకు చిత్ర రూపమే ఆడబ్రతుకు.

ఇది నిజంగా జరిగిన కథ; జరుగుతున్న ఘోర వధ. ఆ గ్రామంలో ఆడపిల్ల పుట్టడమే అలస్యం... వెర్ల గింజ నోట్లో వేసి చంపేస్తారు. అదొక సహజ, సాధారణ సాంప్రదాయంగా భావిస్తారు. ఒక ప్రాణిని చంపుతున్నామన్న ఫీలింగ్ కూడా వారిలో వుండదు. వారి దృష్టిలో ఆడపిల్ల – ఒక అనవసర బరువు; పనికిరాని వస్తువు. ఎందరెంత చెప్పినా, ఎన్ని స్వచ్ఛంద సంస్థలు ఆ గ్రామంలో చైతన్యం రగిలించను యత్నించినా వారిలో మార్పు రాలేదు. అందువల్లే తమిళనాడు ప్రభుత్వం ఆ గ్రామ రచ్చబండ దగ్గర ఒక ఊయల వ్రేలాడదీసింది; చంపాలనుకొనే శిశువులను ఆ ఊయలలో వేస్తే ప్రభుత్వమే వారిని పెంచి, పోషిస్తుంది.

ఈ జాగుప్సా కరమైన శిశు హత్యాకాండను తెర కెక్కించడంలో దర్శకుడు భారతీరాజా తన ప్రావీణ్యమంతా వెచ్చించాడు. దగ్గుపాటి రాజ హీరోగా; మహేశ్వరి, రాజశ్రీలు హీరోయిన్లుగా అత్యద్భుత నటన ప్రదర్శించారు. ఎఆర్ రెహమన్ సంగీత సారధ్యం. కథ నేపథ్యానికి సంగీత సౌరభం సమకూర్చింది.

కళ్లు తెరవని దశలో ఒక ఆడశిశువు ప్రాణం తీయబోతుండిన ఒక తండ్రిని, మానవతావాది ఒకరు విచారించి, తన పెంపకానికి తీసుకొంటాడు. ఆ పాప పెరిగి పెద్దదై డాక్టర్ అవుతుంది. తిరిగి అదే గ్రామానికి వైద్య సేవలందించను వస్తుంది. అమెకు తన గతం తెలియదు. అక్కడామెకు చిన్నవాడు తనను చంపి, బంధం త్రెంచు కోవాలని చూసిన కసాయి తండ్రితో పరిచయం



ఆడబ్రతుకు చిత్రంలో దగ్గుపాటి రాజ, మహేశ్వరి

పరిశ్రమ వర్గాలు ప్రశంసిస్తున్నాయి.

(స్పాన్సర్డ్ ఫీచర్)

ఓం సాయి శ్రీసాయి



జయజయ సాయి

శ్రీ సాయినాథ కల్యాణ మండపము

గుప్తా బిల్డింగ్, హరనాథపురం, 3 వలైను, నెల్లూరు. ఫోన్: 326661

మీ వివాహది శుభకార్యములకు ప్రశాంత వాతావరణంలో శ్రీసాయినాథుని సన్నిధిలో జరుపుకొని ఈ సదవకాశాన్ని వినియోగించుకొని సాయికృపను పొందండి.

సదా మీ సేవలో నాగేశ్వరరావు

నెల్లూరులోని ఏ.సి.ఎన్. కేబుల్ టి.వి. సభ్యులందరికీ ఈ సంచిక ఒక కానుక.

అందలంలో ఐశ్వర్యారాయ్



గత ఏడాది ప్రపంచ సుందరి ఐశ్వర్యా రాయ్ హిందీ సీమకూ పట్టపు రాణిగా అందలం ఎక్కుతూంది. ఈ రోజు ఆమె పరిశ్రమలో అత్యంత స్టార్ నటి. ఆమెతో నటించ డానికి హీరోలు పోటీలు పడుతున్నారు. బాలీ డియోల్ – బర్ స్టార్ హోగయా; సన్నీ డియోల్ – ఇండియన్; గోవింద – అలీబెలా; సునీల్ శెట్టి – హమ్ పాంచ్ ఎక్ దళిత పంటి సినిమాలు అసంఖ్యాకంగా నిర్మాణంలో వున్నాయి. ఇంత గొప్ప ధాన్యం ఎవరికో తప్ప రాదు; ఆ అందలం నిలుపు కొంటుందా ఐశ్వర్య?

టెలిఫోన్ పుట్టుక

టెలిఫోన్‌ను మొదటగా కనిపెట్టిన వాడు - అమెరికాకు చెందిన గ్రహంబెల్. 1876లో ఆయన ఫోన్ తయారు చేస్తే - దాన్ని ఎవరూ పట్టించు కోలేదు; వాడలేదు. ఆనాటి బ్రిటిల్ చక్రవర్తి యథాలాపంగా దాన్ని చూసి - అయ్యో ఈ యంత్రం మాట్లాడుతున్నాదేమిటి? అని ఆశ్చర్య పడ్డాడట. ఆ ఆశ్చర్యం పత్రికలలో రావడంతో అందరూ టెలిఫోన్ల కోసం ఎగబడ్డారు. 1877లో బోస్టన్‌లో తొలి టెలిఫోన్ బిగించారు. 1892 నుంచి ఎక్ఛేంజిలు ప్రారంభమైనాయి.

టివి మరీ పనిది!

టెలివిజన్ సృష్టి చాలా ఆధునికమైనది. 1924లో బ్రిటన్‌కు చెందిన జాన్‌లాగి బియర్డ్ మొట్ట మొదటసారిగా టెలివిజన్ బొమ్మ సృష్టించారు. దీన్ని మూడు మీటర్ల దూరంలోని తెరపై చూపించారట; అప్పటి కదే మహా గొప్ప విషయం. 1930లో వ్లాడిమిర్ జ్వారికిన్ అనే రష్యన్ శాస్త్రవేత్త ఎలక్ట్రానిక్ టివి తయారు చేశాడు. 1936లో మొదటిసారిగా బ్రిటన్‌లో టివి ప్రసారాలు ప్రారంభమైనాయి.

వజ్రాలు పుట్టుక

వజ్రాల జన్మస్థానం భూమి అట్టడుగు పొరలు. అక్కడ ఏర్పడే వత్తిడి, ఉష్ణోగ్రతల ఫలితంగా రాళ్లు కరిగి, ఘనీభవించి కార్బన్ అనే పదార్థంగా మారి, వజ్రాలేర్పడి వుంటాయని అంచనా. భౌగోళిక పరిణామాల ఫలితంగా కొన్ని లక్షల సంవత్సరాలపాటు భూలోపలి పొరలలో దాగి వుండే వజ్రాలు, అప్పుడప్పుడు పైకి ఉబికి వస్తుంటాయి. అవే మనకు దొరికే వజ్రాలు.

KORA

JUNIOR COLLEGE PH : 323210, 326054

(DAY SCHOLARS) BOYS & GIRLS

APPLICATIONS ARE INVITED FOR JUNIOR & SENIOR INTER ADMISSIONS (WITH EAMCET COACHING)

CONTACT OUR OFFICE FOR APPLICATION AND PROSPECTS.

M.P.C. & Bi.P.C. English Medium Only 2nd Language Sanskrit only

SARASWATHI NAGAR, DARGAMITTA, NELLORE - 524 003

ఆ ఇంట పొయ్యి ఆరదు – ఆతిథ్యానికి పరిమితి లేదు!

గోవిందస్వామి కరుప్పయ్య మూపనార్ ఒక విలక్షణ రాజకీయ వాది. నాలుగు దశాబ్దాల నుంచి రాజకీయాలలో వున్నా ఎప్పుడూ తనకంటూ పదవి కోరని స్వార్థరహితుడాయన. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీలు ఆయనకు ఎన్ని సార్లు కేంద్రమంత్రిత్వం ఇవ్వజూపినా సున్నితంగా తిరస్కరించిన చరిత్ర మూపనార్‌ది. ఏ పదవీ లేకున్నా కాంగ్రెస్‌లో ఆయనదెప్పుడూ కీలక స్థానమే. ఇందిరాగాంధీ కుటుంబానికి నమ్మిన బంటు. మూపనార్ ఏ రాష్ట్రంలో పాదం మోపితే – అక్కడి ముఖ్యమంత్రికి ఆయువు మూడిందని అర్థంగా ప్రతీతి. ఇందిరమ్మ ఎప్పుడే ముఖ్యమంత్రిని తప్పించాలనుకున్నా అక్కడికి మూపనార్‌ను పంపేది. అందువల్లే ఆయనకు కింగ్‌మేకర్‌గా పేరు వచ్చింది.

విచిత్రమేమిటంటే – మూపనార్ కుటుంబానికి తరతరాలుగా అదే కీర్తి వుంది. తంజావూరు జిల్లాలోని సుందర పెరుమాళ్ కోయిల్ వారి స్వగ్రామం. కొన్ని వందలేళ్ల నుంచి మిరాసీదారులు (జమీందార్ వంటి హోదా) వారు. వీరి కుటుంబానికి ఐదువేల ఎకరాల భూమి వుండేదట. తమ గ్రామ పరిసరాలలోకి ఎవరు వచ్చినా వారి కుటుంబం నుంచి ఆతిథ్యం తీసుకోకుండా వెళ్లడానికి లేదు. ఎందరో కవులు, రచయితలు, సాధువులు, రుషి పుంగవులు, వేద



పండితులు, రాజకీయ వాదులు తరతరాలుగా వారి ఆతిథ్యం స్వీకరిస్తున్నారు. 1799లో – అంటే రెండు వందలేళ్లనాడు ఆనాటి – తంజావూరు రాజా కింగ్ సెర్ఫోజి కాశియాత్రకు వెళ్తే, అక్కడి సాధువులు ఆయన్ను 'మూపనార్ దేశం' నుంచి వచ్చారా అని అడిగారట. కాశి నుంచి ఏ సాధువు తంజావూరు ప్రాంతానికి వచ్చినా మూపనార్ కుటుంబీకులే వారిని ఆదరించడంతో తంజావూరుకు వారే చక్రవర్తులని ఆ సాధువులు భ్రమపడ్డారు. అది తనకు అవమానంగా భావించిన సెర్ఫోజి రాజా కాశి నుంచి కన్యాకుమారి వరకు తన పేరుతో అన్న సత్రాలు కట్టించి, పర్యటనలో వుండే సాధువు లందరినీ తన సత్రాలకే పిలిపించే వారట. ఈ నాటికీ మూపనార్ ఇంట్లో వండడం, వడ్డించడం ఒక నిరంతర ప్రక్రియ. 24 గంటలూ పొయ్యి వెలుగుతూనే వుంటుందట! వచ్చిన వారికి వడ్డిస్తూనే వుంటారు. సమయం మించిందనే మాట కూడా విన్పడదు. ఇందిరాగాంధీ, కామ్‌రాజ్ వంటి వారు కూడా వారి ఇంట భోజనం చేసినవారే.

జి.కె. మూపనార్ చిన్న వయస్సులోనే రాజకీయ ప్రవేశం చేశారు. 24 ఏళ్ల ప్రాయంలో తంజావూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడైనారు. ఆనాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ వాదిగానే గడుపుతున్నాడు. ఎప్పుడూ ఏ పదవీ స్వీకరించలేదు. తమ కుటుంబం పేరుతో చాలా విద్యా సంస్థలు, ఆస్పత్రులు కట్టించారాయన. వారి కుటుంబంలో మరెవ్వరికీ రాజకీయ సంపర్కం లేదు ... మంత్రిత్వానికి సమ్మతిస్తే ... వారి కుటుంబానికి ... ప్రతి తమిళుడూ ఇదే బాధ వ్యక్తం చేస్తున్నారు.

ఆమె నవ్వే ఆమె అందం



బాలీవుడ్‌లో తమదైన శకం ఒకటి వుందని గుర్తింపుకు తెచ్చిన కొద్ది మంది హీరోయిన్లలో మాధురి దీక్షిత్ చాలా ముఖ్యురాలు. ఆమె నవ్వే ఆమెకు అందం, అదృష్టం! రెచ్చగొట్టే అవయవ సౌష్టవం, కళ్లు చెదిరే సొగసు, మరులు గొల్పే కొంటె నవ్వులతో పదేళ్ల నుంచి యువతరాన్ని పిచ్చెక్కించేస్తుంది మాధురి. అయితే 1996 ఆమెకు కలిసి రాలేదు; ఆ ఏడాది ఒక్క హిట్ కూడా లేదు. 1988 తర్వాత ఆమెకీ పరిస్థితి ఇప్పుడే. ఈ ఏడాది విడుదల కానున్న చిత్రాలు ఆమెను మరొకసారి అందలం ఎక్కించబోతున్నాయి.

కమల్ అన్వేషణ!



37 సంవత్సరాలుగా సినిమాల్లో నటిస్తూ, అనేక చక్కని పాత్రలకు జీవం పోసిన నటుడు కమల్ హాసన్. ఈయనకు సినిమాకు సంబంధించిన అన్ని విషయాలను కూలంకషంగా నేర్పే గురువు ఇంతవరకు దొరకలేదట. సినిమా స్క్రీన్‌ప్లే కొత్త రూపంగా తయారు చేసే విషయమై, అమెరికన్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన వర్క్ షాపులో పాల్గొని ఇటీవలే ఇండియా తిరిగి వచ్చారు. లోకం తీరు రోజురోజుకు మారుతుంది. ప్రేక్షకులు కొత్తదనాన్ని ఆశిస్తున్నారు. అందువల్ల సినిమాల్లో కొత్త ... ప్రేక్షకులు సినిమాలు చూడరు. అందువల్ల ప్రపంచంలో సినిమాకు సంబంధించిన కొత్త విషయాలపై ఎక్కడ సెమినార్లు జరిగినా అక్కడకు హాజరవుతానని కమల్ మనసులోని మాట చెప్పారు.

వళ్లుమాడే వేడి

లిబియాలోని సహారా ఎడారి ప్రాంతంలో పగటి ఉష్ణోగ్రతలు ప్రపంచమంతటిలోకీ అత్యధికం. 1922 సెప్టెంబర్‌లో అక్కడ 58 సెంటిగ్రేడ్ డిగ్రీల వేడి నమోదైందట. ఆవేడిలో తల బయట పెడితే ముఖం పెనంమీద కాల్చినట్టు మాడిపోతుంది.

WANTED TEACHERS

L.K.G నుండి 10వ తరగతి వరకు అన్ని సబ్జెక్టులు ఇంగ్లీషు మీడియంలో బోధించుటకు, ధారాళంగా ఇంగ్లీష్ మాట్లాడ గలిగిన గ్రాడ్యుయేట్ టీచర్లు కావలెను. జీతము రూ.1,000 నుండి 1,500ల వరకు ఇవ్వబడును. (మహిళలకు ప్రాముఖ్యత)

మే 15వ తేదీ లోపల ఈ క్రింది అడ్రసు నందు సంప్రదించండి.

జీనియస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ & జూనియర్ కాలేజ్

ECET-97

We are going State Ranks Since 1989. 1st Batch 5.5.97; 2nd Batch -- 9.5.97 Postal Coaching Available.

Estd: 1989 Ph: 328843

సిదార ఇన్‌స్టిట్యూట్

10వ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు సమ్మర్ స్పెషల్ కోచింగ్

కంప్యూటర్ మరియు మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీషు గ్రామరు నందు 45 రోజుల ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును. క్లాసులు ప్రారంభం: 5.5.97 & 9.5.97

సూపర్ బంపర్ బొనాంజా
అన్ని కంపెనీల మేలు కలయిక

డైమండ్ ఫుట్‌వేర్

14/408, TRUNK ROAD, NELLORE

అన్ని పండుగల సందర్భాలలో ప్రత్యేక డిస్కౌంట్ కలదు

ఒకసారి విచ్చేయండి. మీ రాక ఆనందం

కొత్త పెళ్లికూతురా రారా...
చందన చీరలలో సింగారించుకొని రారా...
నువ్వు కోరుకున్న చీరలకు కొలువు ఇదేరా...

కళ్యాణ శోభను కాంతిమంతం చేసే చీరల మందిరం
సొగసైన చీరలు సరసమైన ధరలకందించే షోరూమ్!

పెళ్లి వస్త్రాల కోసం కంచి మద్రాసులు వెళ్లవలసిన హైరానా ఇక అనవసరం

కోరుకున్న డిజైన్‌లు, రంగులు, నాణ్యతలో కోరినన్ని చీరల శ్రేణులు మీ కళ్ల ముందు ప్రత్యక్షమౌతాయి.

అన్నీ మంచివే, అందులో ఏవి ఎంపిక చేసుకోవడమే మీకు తంటా అంటే నమ్మండి!

గాంధీ టెక్స్, కరిష్మా, రాజ్‌కమల్, కళాంజలి, పల్లవి, షికో కాటన్, కాటన్ ఫీల్డ్, ముంగా కోటా, కరిష్మా కోట మొదలగు ప్రఖ్యాత మిల్లుల కాటన్ శారీస్ సమ్మేళనము
వేసవిలో మీ కొరకు అత్యంత తక్కువ ధరలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న అపూర్వ కాటన్ శారీ ఉత్సవ్‌కు విచ్చేయండి!

హోల్‌సేల్ రేట్లకే రిటైల్ అమ్మకం చేసే ఏకైక సంస్థ



వస్త్రప్రేమికుల స్వర్గం
చందన
శారీ మందిర్
లేడీస్ & జంట్స్ క్లాత్ షోరూం
పినాకినీ సూపర్ మార్కెట్ - G.T. రోడ్
నెల్లూరు

దాసరి

4 వ పేజీ కొరవ

విద్యలో, పుత్తిపర ఉన్నతిలో, వ్యాపార రంగంలో అగ్రవర్ణాల వారికి, కాపు వెలమరీయులకు మధ్య చెప్పుకో దగినస్థా అంతరం వుందా? తాను నాయకత్వం తగ్గవహించే కాపు కులాన్ని – హరిజన, గిరిజనాది దళిత వర్గాలను ఒకే గాట కట్టిపడేస్తే జనం పోలోమని తన వెనుక పడతారను కొంటున్నారా దాసరి?

నెల్లూరులో ఒక థియేటర్ యజమాని తన వ్యాపార సర్దుబాటు కోసం రాములమ్మ సినిమాను ఆపడానికి నిర్ణయిస్తే – అది అగ్రవర్ణ దురహంకారమని జభాండం వేశారు; కరపలో ఒక ఆర్డినెన్స నిబంధనలను అతిక్రమించిన థియేటర్ లైసెన్స్ రద్దు చేస్తే – అది దళితులపై చొప్పించగా చిత్రిస్తున్నారు. ఎక్కడో చిన్న సంఘటన జరిగినా రెచ్చగొట్టే ప్రసంగాలు, ప్రదర్శనలు!

దాసరి వారాయణ రావు వంటి ఘన్ను వ్యాపారి చేసే వ్యాపార ప్రచారాలకు దళిత ఉద్యమం ఒక పావు వలె వుపయోగ పడడం విచారకరం రాములమ్మ సినిమా థియేటర్‌లలో ఆడడమే దళితులకు జరిగే పెద్ద ఉపకారంగా భ్రమపడి దళిత సంఘాలూ ఆయన తాన అంటే తందాన అంటున్నాయి – ఇది నిజమైన దళిత సేవా? దళిత ద్రోహమా? ఆలోచించండి!

రెడ్లు, చౌదరిలు, బ్రాహ్మణులను తిట్టడం, పేరు పెట్టి నిందించడం దళితులకు ఏ రీతిలోనూ మేలు చేయదు. ఆ ధోరణి వారిని సామాజిక జీవన స్రవంతి నుంచి మరింత దూరం చేస్తుంది; కుల ద్వేషం పెచ్చరిల్లి కలుషిత వాతావరణం ఏర్పడు తుంది. దాసరి వంటి వ్యాపారులను దళిత ఉద్యమాలకు ఎంత దూరంగా వుంచితే అంత మంచిది.

నేటిభారతం

మూడవ పేజీ కొరవ

గంట బడింది. దానితో పోలీసులు రంగంలోకి దిగి గోపాలపుర గ్రామంలో 14 మంది స్త్రీలకు బలవంతంగా కన్యత్వ పరీక్షలు, గర్భ పరీక్షలు జరిపారు. దీనిపై పెద్ద అలజడి చెలరేగు తున్నది ఆ రాష్ట్రంలో!

ఇంజినీర్లు

4 వ పేజీ కొరవ

తున్నారో – అదే రోడ్లో వారిని పిలిస్తే పాతర వేయగల్గితేనే రోడ్లు బాగుపడతాయి. అయ్యా మంత్రిగారూ – దంతగ మాలిన ఉపన్యాసాలతో ఎందుకు నోరు నొప్పి తెచ్చుకొంటారు; వీరి భాగోతం మీకు తెలియనిదా?

బ్రాందీ

రెండవ పేజీ కొరవ

ఈ దాడిలో జక్కా శేషమ్మకు కాలు విరిగింది; డిపైఎఫ్‌ఐ వరహారికి వీపు చిట్లింది. ఇక్కడ పొగబాంబులూ పేల్చారు పోలీసులు.

ఈ అమానుష హింస ఉద్యమం పట్ల పట్టుదల పెరగ డానికి దోహద పడింది. తటపటా యింపులో వుండిన వారు సైతం బ్రాందీ పీపులు తరప విద్యమని ప్రతిజ్ఞ చేసి మరీ ఉద్యమోన్ముఖు లౌతున్నారు. సిపిఎం, టిడిపి, కాంగ్రెస్ పార్టీలు మూడూ అంగళ్ల పద్ద విరవధి ప్రదర్శనలు ధర్నాలు జరపడానికి సన్నద్ధ మౌతున్నాయి.

కనుక్కోండిచూద్దాం-5 సమాధానాలు

జవాబులు:
దర్శకుడు – విశ్వనాథ్,
తారలు – ఊర్మిళ,
శాంతిప్రియ, రాజనాల,
రాజసులోచన.

సరియైన సమాధానాలు పంపినవారు: ఎం.డి. అజారుద్దీన్, కె. శివప్రసాద్, పి. లక్ష్మికమల;
విజేత: ఎం.డి. అజారుద్దీన్, మూలపేట, నెల్లూరు

సామెత తికమక

ఆ ఇంటి లోనివారికి ఈశ్వరుడైనా, విష్ణువైనా ఒకటే. దొంగ పూజలు చేస్తే ఇట్టే పట్టడంలో వారిని మించిన వారు లేరు.

పై వాక్యాలలో ఒక సామెత దాగివుంది; కనిపెట్టి ఇన్‌ల్యాండ్ లెటర్ మీద వ్రాయండి; లేదా ఎసిఎన్ గోల్డ్ బాక్స్‌లో వేయండి; విజేతలలో ఒకరికి రు.25ల పారితోషికం అందుతుంది.

ఈ దాడిలో జక్కా శేషమ్మకు

హాలివుడ్ షూ సెంటర్
మ్యారేజ్‌లకు కొత్త రకాలైన షూస్, చప్పల్స్ లేటెస్ట్‌వి వచ్చియున్నవి. సంప్రదించండి
HOLLY WOOD SHOE CENTRE
Near Gandhi Statue, Trunk Road, Nellore - 1

వారంవారం బంగారం
ఎసిఎన్ ఛానల్ ప్రేక్షకులకు 'సువర్ణ' అవకాశం!
ఈ కూపన్‌లో ప్రచురించిన ప్రశ్నకు సమాధానం తెల్పి, కూపన్ కత్తిరించి మే 31 తేది లోగా ఎసిఎన్ గోల్డ్ బాక్స్‌లో వేయండి; ఐదు గ్రాముల బంగారు చైన్ బహుమతిగా గెల్చుకోండి.
18.5.97 తేది ఆదివారం బంగారం రేటు ఎంత?
సమాధానం [ ] కూపన్ నంబరు – 3
పేరు: .....
చిరునామా: .....
.....
వారం వారం బంగారం స్పాన్సరర్: గోల్డ్ ప్యాలెస్
జైన్ దేవాలయం ఎదురుగా, మండపాల వీధి, నెల్లూరు

Eted : 1988 Phone : 325199
Dr. S.R.K. SCHOOL
(Recognised by the Govt. of A.P.)
TEKKEMITTA EXTENSION, NELLORE - 524 003
ADMISSIONS FOR 1997-98
PLAY CLASS TO X CLASS
TEST DATES : EVERY SUNDAY DURING MAY MONTH AT 9 A.M.
WANTED TEACHERS - APPLY WITHIN 10 DAYS
M. BeaulahGrace, B.Sc.,B.Ed., Headmistress.
P. Krishna Murthy, M.Com., Director/Correspondent

SRI SAI VIDYANIKETHAN
English Medium SCHOOL
(Recognised by the Govt. of A.P.)
RAMALINGAPURAM, NELLORE, Ph: 25019
Children's bright future is our aim.
Preparing good handwriting children.
Play Class, L.K.G. to IX Class

మ్యారేజ్ సీజన్ సందర్భముగా లేటెస్ట్ సూటింగులు, షర్టింగులు, సఫారీలు, సూట్ మెటీరియల్స్ మరియు 10 సం.ల పైన హారికి జెంట్స్ రెడీమేడ్స్‌కు విచ్చేయండి!
గిమల్ జంక్షన్
కాపువీధి ఫోన్: 25420 నెల్లూరు
ఆథరైజ్‌డ్ డీలర్స్

నవీన భారతి ఎడ్యుకేషనల్ సెంటర్
20/178, 11th Cross Road, Balaji Nagar, Nellore - 2
గణితం నందు సిలబస్ 45 రోజులలో పూర్తి
10వ తరగతికి వచ్చు విద్యార్థులకు ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం క్లాసులు మే 2 నుండి ప్రారంభం; అడ్మిషన్లు జరుగుచున్నవి. Jr. Inter - Mathematics క్లాసులు May 2 నుండి ప్రారంభం.
వివరాలకు
శ్రీమతి రమ్య శ్రీనివాస్ – కరస్పాండెంట్

Butterfly®
GAS STOVE

ISI – 4246
10 YEARS GUARANTEE
స్పెషల్ డిస్కౌంట్ ఆఫర్‌లో లభించును.
సేలం స్టెయిన్‌లెస్ స్టీల్ బాడీతో అన్ని గ్యాస్ ఏజన్సీల వద్ద మరియు ప్రముఖ దుకాణములలో లభించును.
GOWANI AGENCIES
KAPU STREET, NELLORE. PH : 331311, 331086

మహిళలకు బాలాజీ బ్రాండ్ వారు అందించే శుభవార్త
అధునాతన టెక్నాలజీతో శుభ్రపరచిన జిలకర్ర, ఆవాలు, మెంతులు, ధనియాలు, గసాలు, మరియు మిరియాలు సరసమైన ధరలకు అన్నీ ప్రొవిజన్ షాపులలో లభిస్తున్నాయి.
బాలజీ బ్రాండ్ అని అడిగి కొనండి. మా శుభ్రతను మీరే హర్షిస్తారు. ఆవా పిండికి, ఊరగాయాలకు వచ్చళ్ళకు మా బాలజీ బ్రాండ్ ప్రత్యేకత
అన్నపూర్ణ ట్రేడర్స్ ఉస్మాన్‌సాహెబ్‌పేట, నెల్లూరు Ph : 324976

విజయ గర్వం



"కొంచెం ఇష్టం కొంచెం కష్టం" చిత్రంతో ఒక్క వెలుగు వెలిగిన మహేష్ కొయిరాలా, నేపాలీ సుందరి, ఒకప్పటి నేపాలీ ప్రధాన మంత్రి తమ్ముడికి మనసులాలు చాలా ధైర్య పంతురాలు, ముక్కుసూటిగా మాట్లాడేస్తుంది. సినిమా రంగంలో తను పొందించిన విజయాన్ని సగర్వంగా, స్వర్గ సుఖంలా అనుభవిస్తున్నాను అని చెప్పుకుంటూ వుంది ఆమె. కాని ఈ విజయానికి ఎంత కష్టపడ్డానో ఎన్ని సమస్యలను, ఎన్ని విమర్శలను ఎదుర్కోవలసి వచ్చిందో చెప్పలేనంటుంది. ప్రతిరాత్రి ఒక పార్టీకి పోతానని, తాగి తందనాలాడతానని, ఆ మత్తులో తెల్లవారి సక్రమంగా షూటింగ్‌కు రానని అనేవాళ్లట – కడుపు మంట రాయుళ్లు; మనీషా ధైర్యవంతురాలు కదా – వీటన్నిటిని లెక్క చేసేది కాదు. ఉన్నది ఉన్నట్టు మాట్లాడే తత్వం కదా. ఈ సినిమా రంగంలో తాగితందనా లాడని వారెవరు? నేను చేసిన పని చెప్పుకునేందుకు భయపడను. నేను ఏమి చేసినా, ఎప్పుడు తాగినా, ఎంత మంది బాయ్ ఫ్రెండ్సును మార్చినా అంతా పబ్లిక్‌గానే చేశాను. కప్పు పుచ్చుకునేందుకు ప్రయత్నించలేదు అని కుండబద్దలు కొట్టినట్లు మనీషా చెప్పటంతో మొత్తం సినిమా రంగం నోరుమూసిందట!

టాబూ ప్రక్క చూపులు



ప్రేమికుల జాబితాలో ఫస్ట్‌ప్లేస్ కల్పించి, లవర్ ఇన్ వెయిటింగ్ సాజర్‌ను పూరించి, విరహంలో ముంచెత్తుతున్న టాబు ఇప్పుడు ప్రక్క చూపులు చూస్తోందని గుసగుసలు వినపడు తున్నాయి. హంపిలో జరిగిన ఒక షూటింగ్‌లో సాజర్ మనసుకు ముల్లులా గుచ్చుకొనే సంఘటనలు జరిగాయట. తనను వెయిటింగ్‌లో పెట్టి - మరొక నటుడితో సరసాలాడడం అతడు చూడలేక తపించి పోయాడని సినిమా పత్రిక వర్తమానం.

శరత్ కాపురంలో నగ్మా పెట్టిన చిచ్చు



తమిళహీరో శరత్ కుమార్ తన భార్య ఛాయకు విడాకులిచ్చేశాడు. ఆమెతో తనకు సరిపడ నందువల్ల, రోజూ ఇంట్లో రచ్చలు, రావిళ్లు జరుగుతుండడం వల్ల ఇద్దరం విడిపోయామని శరత్ చెప్తున్నప్పటికీ అసలు కారణం నగ్మాతో అతడికి పెరిగిన సాన్నిహిత్యమే నంటున్నారు. ఈ మధ్య వీరిద్దరి చెట్టాపట్టాల్ తమిళ పత్రికలను సరదా కాలక్షేపమై పోయాయి. ఛాయతో పేచీవల్ల తనకు కల్గిన అశాంతి నుంచి నగ్మా సాన్నిహిత్యంతో మనశ్శాంతిని వెదుక్కొంటున్నానని శరత్ చెప్తున్నాడు.

మిథున్‌కు ఏడుపు తెప్పించిన పెళ్లి వార్త

శ్రీదేవికి పెళ్లి జరిగి పోయిందన్న వార్త బొంబాయి సీమలో బాంబువలె పేలిన రోజు - మిథున్ చక్రవర్తి సెట్స్‌లోనే బిగ్గరగా ఏడ్చేశాడు. శ్రీదేవికి, మిథున్‌కు రెండేళ్ల క్రితం పెళ్లి నిశ్చయమైంది; పెద్దలూ అంగీకరించారు. కాని ఆ సమయంలోనే మిథున్ పుణ్యాన యోగితా గర్భం ధరించిందని తెలియడంతో శ్రీదేవి అతడికి దూరమై పోయింది. ఆమె తనకు దూరంగా వుంటున్నా ఇక తనకు శాశ్వతంగా దక్కదని తేలడంతో దుఃఖం ఆపుకోలేక, మమతా కులకర్ణిని పట్టుకొని ఏడ్చేశాడట మిథున్.

కరెంటు బల్బు కథ

కరెంట్‌తో దీపం తొలిగా వెలిగించిన వాడు బ్రిటన్‌కు చెందిన హంఫ్రీడేవీ. 1802లో నిరంతరాయంగా ఎలక్ట్రిక్ స్పార్క్ సృష్టించి వెలుగు సృష్టించాడాయన. 1880లో థామస్ ఎడిసన్ ఇప్పుడు మనం వాడే బల్బును సృష్టించాడు. మొదట్లో నూలు దారంతో చేసిన ఫిలమెంట్‌ను వాడి దీపం వెలిగించేవారు.

11 కిలోమీటర్ల లోతు

పసిఫిక్ మహా సముద్రం దక్షిణ జపాన్ సమీపంలో 10 వేల 900 మీటర్ల లోతు వుంటుంది. సముద్రాలన్నింటిలోకి అత్యంత లోతైన ప్రదేశం ఇదే. భవిష్యత్‌లో భూమి మీద ఎత్తైనంతటినీ ఈ ప్రదేశంలో

ఉంచితే ... [illegible]

గుజ్రాల్

మూడవ పేజీ తరువాయి

పనిచేయాలి అన్న ఆదేశాలు జారీ చేస్తున్నారాయన.. తనను తాను సూపర్ ప్రధానిగా భావించు కొంటున్నారు.

పాపం గుజ్రాల్ పరిస్థితి కుడితిలో పడిన ఎలుక పోలికే; బయటికి రాలేరు, లోపల ఉండలేరు. అసలే సాత్వికుడు గుజ్రాల్. ఆయన రూపం, మాట, నడక, నడవడి ఒక మేధావి వలె వుంటాయి తప్ప. రాజకీయవాది వలె వుండదు. నిజంగా మేధావి. అందువల్లే ఇందిరమ్మ పిల్చి తన మంత్రివర్గంలో మంత్రిని చేసింది. తర్వాత రష్యా రాయబారిగా పంపింది; దేవగౌడ క్యాబినెట్‌లో విదేశాంగ మంత్రిగా రాణింపుకు రావడానికి ఆ అనుభవం వుపకరించిందాయనకు.

గుజ్రాల్ పాకిస్తానీయుడు; దేశ విభజన సమయంలో భారత దేశానికి వలస వచ్చి ఢిల్లీలో స్థిరపడ్డారు. ప్రజలతో సాన్నిహిత్యం కల్గిన మాస్ లీడర్ కాదు కాని, ప్రజల సమస్యలపై సిద్ధాంతపరంగా విశ్లేషించగలిగిన మాజీ కమ్యూనిస్టు, ఆయనలో వామపక్ష భావనలు పుష్కలం.

దేవగౌడ పరివేలాలు పదవి నిల్పుకోగలిగాడు; కాని ఈయన పరివారాలైనా కుర్చీని కాపాడుకోగలరా అన్నది సందేహం. చూడాలి!

Help you Child Build himself and A - Better World

MINERVA ENGLISH MEDIUM SCHOOL

(Recognised by the Govt. of A.P, L.K.G. to V) 18/95 BARRACKS, NELLORE - 524 001. ✆ : 325029

ADMISSION STARTED FROM LKG to X CLASS

Our Motto :Education for perfection

గెల్చుకోండి బంగారం... ఏసిఎన్ గోల్డ్‌కూపన్ ద్వారా...

ఈ క్రింద కూపన్‌పై మీ అడ్రసు క్లియర్‌గా వ్రాసి ఈ కూపను పోస్టు బాక్స్ నెం.53, నెల్లూరు-1కి పోస్టు చేయండి లేదా క్రింద పేర్కొన్న ప్రదేశాలలోని గోల్డ్‌బాక్స్‌లో వేయండి.

బహుమతి:-
10 గ్రాముల బంగారు గొలుసు

నెల నెలా, ప్రతినెలా ఈ పసిడి బహుమతి వుంటుంది.

DROP THIS COUPON IN ACN GOLD BOX

NAME:

ADDRESS:

Phone:

Signature

* ఈ కూపను నెల్లూరు, కోవూరు పట్టణాలలోని కేబుల్ కనెక్షన్లు వున్న వారికే మాత్రమే 31.5.97 లోగా ఏసిఎన్ గోల్డ్ బాక్స్‌లో వేయవలెను.

A Golden Finale to the Gorgeous Parade

స్త్రీల అందాన్ని పెంచే ఆభరణాలు, ముక్కుకు ముక్కెర, చెవులకు జూకాలు, కాళ్ళకు పట్టీలు, మెడలో చంద్రహారాలు, నడుముకు వడ్డాణం, చేతులకు స్వర్ణపు గాజులు వంటి విభిన్న ఆభరణాల తయారీలో స్త్రీల మనసులు దూరగొన్న ప్రఖ్యాత షోరూం



Shankarlal Jain Manilal Jain Narendra Jain

జైన్ సిల్వర్ ప్యాలెస్

(గోల్డ్, డైమండ్ & జ్యూయలర్స్)

మండపాల వీధి, జైన్ దేవాలయం ప్రక్కన, నెల్లూరు, Ph: 31372, Fax: 31572

గోల్డ్ కూపన్ గెల్చుకొన్న చందాదారుడి నుంచి కనెక్షన్ ఫీజు వసూలు చేసిన కలెక్షన్ సిబ్బందికి రూ.1,116ల ప్రత్యేక బహుమతి వుంటుంది.

జీనియస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ & జూనియర్ కాలేజ్

డైకస్ రోడ్, పెద్దబజార్ దగ్గర, నెల్లూరు

L.K.G.నుండి ఇంటర్మీడియట్ వరకు

M.P.C., Bi.P.C., C.E.C. & H.E.C. (E.M.&T.M.) అన్ని గ్రూపులకు అడ్మిషన్లు కలవు

ప్రత్యేక ల్యాబ్ వసతి కలదు. ★ ప్రఖ్యాత అధ్యాపకులచే అత్యుత్తమ బోధన ★ ఆహ్లాదకరమైన వాతావరణములో కాలేజి భవనము. ★ అన్ని తరగతుల కుటుంబలవారికి అనుకూలమైన ఫీజు. ★ కంప్యూటరైజ్డ్ మెటీరియల్ ★ వారం వారం సంబంధిత అధ్యాపకులచే పరీక్షలు. ★ విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ ★ ప్రతినెల తల్లిదండ్రుల సమావేశము మా ప్రత్యేకతలు.

ప్రిన్సిపాల్ : షేక్ నజీర్‌బాష M.Com., డైరెక్టర్ : ఇస్మాయిల్ M.Sc

మునిసిపాలిటీ

మొదటి పేజీ తరువాయి

పంచుకొన్నట్లు బిల్లులు పంచుకొంటుంటారు.

ఈనెల కౌన్సిల్ సమావేశం అజెండా ఒక్కటి చాలు - ఇంజనీరింగ్ విభాగం అవినీతి వర్ణించడానికి. టెండర్లు పిలిచి, నిర్మాణం పూర్తి కావస్తున్న 26 పనుల విలువను రివైజ్‌డ్ ఎస్టిమేట్ల పేరుతో రెట్టింపు చేసి; టెండరు, గిండరు లేకుండా కాంట్రాక్టర్లకు పంచి పెట్టబోతున్నారు. 20 లక్షల రూపాయల పనుల్ని 36 లక్షలకు పెంచి పారేశారు. ప్రతి రివైజ్‌డ్ ఎస్టిమేట్‌కూ ఒక కౌన్సిలర్ పేరు తగిలించారు. ఆ జాబితా ఈ వార్త చివర వుంది, చూడండి.

బహిరంగ దోపిడీ ఇది. అంచనా తయారు చేసి, టెండరు పిల్చేటప్పుడు వున్న విలువ తర్వాత ఎందుకు మారుతుంది? అదనపు పనులైతే - వాటికి విడిగా అంచనాలు వేసి, కొత్తగా టెండర్లు పిలవ వచ్చుకదా? పాత కాంట్రాక్టర్లకే పనులప్ప చెప్పడానికి ఇంజనీర్ల కెంత ముట్టింది? అందులో కౌన్సిలర్ల వాటా ఎంత? ఈ దోపిడీని ఎందుకు సహించాలి?

టెండర్ల సమయంలో రింగ్‌గా ఏర్పడి, మునిసిపాలిటీని ముంచే ప్రక్రియ నిర్విఘ్నంగా జరిగి పోతుంది. ఈ అంజెడాలోనే అటువంటివి చాలా వున్నాయి.

జన్మభూమి పథకం క్రింద 20 శాతం నిధులు ఇస్తేనే సిమెంట్ రోడ్డు వేయడానికి కాంట్రాక్టర్లు పోటీలు పడుతున్న సమయంలో - సాధారణ నిధుల క్రింద అదే సిమెంట్ రోడ్డు వేయడానికి 60 నుంచి 67 శాతం అధిక విలువతో టెండర్లను ఆమోదిస్తున్నారు ఇంజనీర్లు. రేట్లు గిట్టుబాటు కావు కాబట్టి అధిక విలువకు టెండర్లు వచ్చాయన్నది అసత్యం; అదే రేట్లకు జన్మభూమిలో పనులు జరుగుతున్నాయి కదా? రీడింగ్ రూంలు, పాఠశాల గదుల నిర్మాణానికి 50 శాతం అధిక మొత్తాలకు టెండర్లు వచ్చాయి. ప్రతి పనికీ ఇద్దరే కాంట్రాక్టర్లు - ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ - అంతా రింగ్ మహిమ!

ఇంతంత అధిక మొత్తాలకు టెండర్లు సంపాదించినా పని మాత్రం పరమ నాసిరకం. వినాయక హాలు ఎదురుగా వేసిన సిమెంట్ రోడ్డు చూస్తే - ఛీ - అన్పిస్తుంది.

కౌన్సిల్ సమావేశాలు వేటిలోనూ ఈ అవినీతి భాగోతాలపై చర్చ, ప్రస్తావన వుండడం లేదు. అందుకు కారణం - కౌన్సిలర్లలో సగం మంది కాంట్రాక్టర్ల పోషణలో కాలం గడపడమే! ఇంజనీర్లకు వలెనే కౌన్సిలర్లకూ కమీషన్ పర్సంటేజి మామూలై పోయింది.

పరిపాలన ఇంత లోప భూయిష్టంగా, అవినీతి మయంగా తయారౌతున్నప్పుడు - ఛైర్మన్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా మంచి పేరు రావడం అసాధ్యం. కొంత కాలం ఆఫీసుపై దృష్టి నిలిపి అవినీతి చెద పురుగులను అదుపులో పెట్టకుంటే - చేసే కృషి, పడే శ్రమ వృధా అవుతాయి.

పని పేరు	అంచనా రూ.	రివైజ్‌డ్ రూ.
త్రివత్సల నగర్ శైలజ్ కాలువలో కల్వర్ట్ నిర్మాణం	1,00,000	2,00,000
జాకీర్ హుసేన్ నగర్ మురుగు కాల్వలు	57,500	99,500
20వార్డు తారు రోడ్డు	1,71,000	3,10,000
విజయ గోపాల పురం మురుగు కాల్వలు	--	99,000
28 వార్డు సైడు కాలువ	16,000	37,000
తడికల బజారు సిమెంట్ రోడ్డు	15,195	76,500
తడికల బజారు కల్వర్టులు	35,000	68,000
42 వార్డు తారురోడ్డు ప్యాచ్‌లు	23,000	41,000
కపాడిపాళెం తారురోడ్డు	80,000	1,00,000
అసుర దొంత మురుగు కాల్వ పేరు	15,600	46,000
వేదాయపాళెం రైల్వే గేటు తారు రోడ్డు	1,00,000	1,80,000
రామిరెడ్డి పేట మెయిన్ రోడ్డుకు సిమెంట్ రోడ్డు	45,000	55,000
పట్టా ప్రకాశరావు ఇంటి దగ్గర రోడ్డు	–	99,000
బిస్త్రపాళెం మెయిన్ రోడ్డుకు సిమెంట్ రోడ్డు	4,980	9,900
– డిటో –	4,950	9,950
27 వార్డు సిమెంట్ రోడ్డు ప్యాచ్‌లు	16,000	25,000
28 వార్డు పల్లెమిట్ట సిమెంట్ రోడ్డు	68,000	98,000
ఉయ్యాల కాలువ వరకు రోడ్డు వెడల్పు	33,000	60,000
కోటమిట్ట కాలువ పూడిక తీయడం	75,000	1,25,000
సిమెంట్ ఫ్యాక్టరీ ప్రక్కన సిమెంట్ రోడ్డు	50,000	1,61,000
మాగాణి వారి వీధి సిమెంట్ రోడ్డు	38,000	88,000
36 వార్డు రోడ్లకు రిపేరు	50,000	1,20,000
దమయంతమ్మ వీధి (రామలింగా పురం) తారు రోడ్డు	50,000	84,000
గాంధీ హాస్టల్ దగ్గర టీపీ భానురాజా ఇంటి రోడ్డుకు మురుగు కాల్వలు	29,000	50,000
కట్టెగుంట రోడ్డుకు తారు రోడ్డు	1,90,000	2,80,000
వహాబ్‌పేట సిమెంట్ రోడ్డు	7,31,500	9,99,000

వారంవారం బంగారం

ఎసిఎన్ ఛానల్ ప్రేక్షకులకు 'సువర్ణ' అవకాశం!

ఈ కూపన్‌లో ప్రచురించిన ప్రశ్నకు సమాధానం తెల్పి, కూపన్ కత్తిరించి మే 31 తేదిలోగా ఎసిఎన్ గోల్ బాక్సులో వేయండి; ఐదు గ్రాముల బంగారు చైన్ బహుమతిగా గెల్చుకోండి. తే 25.5.1997 దిమేము ప్రసారం చేసిన థమ్సప్ పాటల సందడి కార్యక్రమం ఏ ప్రాంతంలో చిత్రీకరించ బడినది?

సమాధానం .... కూపన్ నంబరు - 4

పేరు : ....

చిరునామా : ....

....

వారం వారం బంగారం స్పాన్సరర్: గోల్ ప్యాలెస్

జైన్ దేవాలయం ఎదురుగా, మండపాల వీధి, నెల్లూరు

MODERN SCHOOL

Saraswathi Nagar, Nellore-2. Ph: 27788, 27227.

A NEW ERA IN EDUCATION

KIDS GALAXY

IN

MODERN SCHOOL

FOR PLAY CLASS, LKG AND UKG

ADMISSIONS COMMENCED

NO DONATIONS THIS YEAR

ENTRANCE TEST FOR LKG TO X CLASS WILL BE ON 4TH MAY 1997 AT 9.00 A.M.



అన్ని విశ్వవిద్యాలయాలకు ఎం.ఎ. పొలిటిక్స్ ఎంట్రన్స్ పరీక్షలు వ్రాసే విద్యార్థులు శ్రీలక్ష్మి స్టడీ మెటీరియల్ పుస్తకం చదవండి.

రచన: బి. పురుషోత్తమరావు లెక్చరర్, సర్వోదయ కాలేజి, నెల్లూరు

(అన్ని బుక్‌షాపులలో దొరుకును)

A/c అమ్మకమునకు

1.5 Ton కిర్లోస్కర్ ఎయిర్ కండీషన్డ్ A/c అమ్మకమునకు కలదు.

కావలెను

Silk ఇండస్ట్రీలో పనిచేయుటకు 25 సం.ల లోపు యువతీ యువకులు కావలెను. చదువుతో నిమిత్తం లేదు.

సంప్రదించండి

వి. సూర్యనారాయణ

నిరూప్ సిల్క్ ట్విస్టింగ్ యూనిట్

శివాజీ నగర్, కోవూరు

SCHOOL CAN ALWAYS WAIT

* So it is unfair to send a house oriented kid directly to the school, they may feel rejected if they do not enjoy schooling.
* If you wish your child to enjoy School and get most out of it then, they need a bridge between House and School. Where they feel and realise that its just nothing but a next to house.

Admissions are open for Play Class to IV Standard

PRAGJYOTHI EDUCATIONAL ACADEMY

Balaji Nagar, Nellore - 524 002.

Let Your Child Be Happy At All Times

పెళ్లైపోయిందాకే జూహీకి అదృష్టం



గత డిసెంబరు 24 తేది జరగాల్సిన పెళ్లి వాయిదా పడిన తర్వాత జూహీచావ్లా జాతకమే మారిపోయి నట్లుంది. అప్పుడామెకు సినిమాల మీద సినిమాలు వచ్చి వళ్లోవాలు తున్నాయి. మిసెస్ కిలాడి చిత్రంలో రవీనా టాండన్‌ను తప్పించి ఆమెను పిలిపించారు.

పెళ్లి వాయిదా పడినా జైమెహతాతో కలిసి షికార్లు తిరగడం మాత్రం కొనసాగిస్తూనే వుంది జూహీ. వారాంతం సెలవు దొరికితే ఏదో ఒక విదేశానికి చెక్కేస్తున్నారీ జంట.

ముందు హనీమూన్, తర్వాత శోభనం, ఆనక పెళ్లి అనుకున్నారేమో ఈ సినీ పక్షులు.

ఉత్తమాభిరుచి గలతార

హాలీవుడ్ సినీ తారలు భర్తలను మారుస్తూ వుండటం సర్వ సామాన్యం. ఎలిజబెత్ టేలర్ అయితే ఏడుమంది భర్తలను మార్చి రికార్డు సృష్టించింది. అలా కాకుండా జీవితాంతం ఒకే భర్తతో కాపురం చేసిన హాలీవుడ్ తారలు చాలా అరుదుగా వుంటారు. అలాంటి అరుదైన తార గెనారోలాండ్స్. ఎన్నో అత్యుత్తమ చిత్రాల్లో హీరోయిన్‌గా నటించిన ఆమెకు అమెరికన్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంటు అవార్డు నిచ్చి సత్కరించింది. గౌరవ ఆస్కార్ అవార్డునూ పొందింది. ఆమెకు భర్త అంటే ప్రాణం. ఆమె నటించిన అన్ని చిత్రాలనూ ఆమె భర్త జాన్ డైరెక్ట్ చేశాడు. ఆమెకు ముగ్గురు సంతానం. ప్రస్తుతం ఆమె, తన కుమారుడు నిర్మిస్తోన్న చిత్రంలో నటిస్తూ వుంది. నా భర్తతో, నా సంతానంతో పరిపూర్ణమైన ఆనందాన్ని అనుభవిస్తున్నానని ఆమె చెప్పింది. అంతే కాదు భర్తలను మార్చటంలో ఆనందం లేదని, ఒకే భర్తతో అనుకూల దాంపత్యం పెంచుకోవటం ప్రతి స్త్రీ పాటించాలని ఆమె చెప్పింది. గెనారోలాండ్స్ లాంటి ఉత్తమ తారలు హాలీవుడ్‌లో చాలా అరుదుగా జన్మిస్తుంటారు.

సముద్రపు అడుగు

సముద్రం అడుగు భాగంలో కొండలు, అగ్ని పర్వతాలు, లోయలు వంటివన్నీ వుంటాయి. అప్పుడప్పుడు అగ్ని పర్వతాలు పైకి ఉబికి రావడం వల్లనే దీవులు ఏర్పడతాయి. హవాయి దీవులు అటువంటివే.

లిటిల్ ఎంజల్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తించబడినది) మూలపేట, నెల్లూరు - 524 003. Ph: 322036

CLASSES : L.K.G., U.K.G. I to X

ADMISSIONS : 2-5-97 CLASSES : 5-6-97

Correspondent: : Chatla Narasimha Rao B.Com., B.L.

రంభగదిలో ఏమి జరిగింది?



మొన్నీ మధ్య ఒక సినిమా షూటింగ్ కని పూటి వెళ్లి మోనార్క్ హోటల్‌లో బస చేసిన రంభ గది నుంచి వున్నట్లుండి పొలికేకలు విన్పించాయి. హోటల్ సిబ్బంది పరుగెత్తు కొంటూ ఆ గదికి వెళ్లారు.

ఆమె అంత పెద్దకేక పెట్టడానికి కారణం? అప్పుడా సమయం అర్థరాత్రికి కొంచెం తక్కువ. ఒక సీనియర్ నటుడు అప్పుడామె గదిలో వున్నాడు. "స్టోరీ డిస్కషన్" కోసం ఆమె గదిలోకి వెళ్లానని చెప్పి తలదించుక వెళ్లిపోయాడాయన. అతడి 'స్టోరీ' నచ్చకే రంభ అంత పెద్దగా అరిచిందేమో!

గొప్పవారి సంతకాలు

మనుషుల రూపాలు, మనుషుల మనస్తత్వాలు రకరకాలుగా వున్నట్టే మనుషులు సంతకాలు కూడా పలు రకాలుగా వుంటాయి. విపులంగా సంతకం చేస్తే ఫోర్జరీ చేసేందుకు వీలుగా వుంటుందని భయపడి, కొంత మంది పెద్దహోదాల్లో వుండేవారు, తమ సంతకాలు గజి, బిజిగా చేసేస్తారు. అధికార పత్రాల్లో, జాబుల్లో, సంతకాలు లేకపోతే వాటికి విలువ వుండదు. మరో విషయమేమంటే సంతకాన్ని బట్టి మనిషి మనస్తత్వం చెప్పవచ్చుట. వీటన్నిటిని బట్టి చూడగా సంతకానికి చాలా విలువ వుందని తేలింది. ఆ విలువను గుర్తించిన లండన్‌లోని ఒక వేలం సంస్థవారు గొప్పవారి సంతకాలకు విలువ కట్టే ఉద్దేశ్యంతో రాజులవి, రాణులవి, గొప్ప రచయితలవి, కవి పండితులవి, సినీతారలవి, హిట్లర్ ముస్సోలిని వంటి నియంతలవి, చర్చిల్, రొనాల్డ్ రీగన్ ఇలా చాలా మంది పెద్దవారి సంతకాలు సేకరించి వేలం వేశారట. అన్నిటి కంటే నాటక రచయిత షేక్స్పియర్ సంతకానికి ఎక్కువ ధర పలికిందట. ఎంతో తెలుసా – ఐదు లక్షల పౌన్లు; అంటే – ఇంచు మించు మూడు కోట్ల రూపాయలు!

గాలి ఎట్లా వీస్తుంది?

గాలిని మనం చూడలేం; కాని అది జోరుగా వీయడం గుర్తించగలం. గాలి కదులుతూ, విసురుగా పరుగెట్టడానికి కారణం సూర్యరశ్మి. సూర్య కిరణాల వల్ల వేడెక్కిన గాలి వాతావరణంలో ఆకాశం వైపు కదులుతుంది; ఆ ఖాళీలోకి పైనుంచి చల్లటి గాలి ప్రయాణిస్తుంది. ఈ కదలికల వల్ల ఏర్పడే ఒత్తిడి గాలి విసురుగా వీచేటట్లు చేస్తుంది.

మాసఫలాలు

తేది 1.5.97 నుండి 31.5.97 వరకు (తేది 14వరకు మేషరాశిలో తరువాత వృషభరాశిలో రవి; మకరంలో గురువు; మీనంలో శని, కేతువులు; కన్యలో రాహువు; సింహంలో కుజుడు; 5వ తేది వరకు మేషంలోను, 29 వ తేది వరకు వృషభంలోను, తరువాత మిథునంలోను శుక్రుడు; మేషంలో బుధుడు)

మేషం

(అశ్విని; భరణి; కృత్తిక 1 పాదం)

రాశ్యధిపతి కుజునకు పంచమస్థితి వల్ల తలచిన పనులన్నీ నెరవేర గలవు. ఉద్యోగులకు రావలసిన బాకీలు లభించగలవు. ఈ రాశి వారికి వ్యాపార వృద్ధి వుండును. కోర్టు తగాదాల వంటి వాటిలో అనుకూల ఫలితాలు లభించగలవు. కుటుంబ సౌఖ్యం వుండును. వస్త్రా భరణాల కొనుగోలు జరుగును. విద్యావృద్ధి, శుభ కార్య ప్రయత్నాలలో అనుకూలత జరుగును. తొందరపాటు, అనవసర ఖర్చులుంటాయి. అదనపు బాధ్యతలతో స్థానమార్పు వుండవచ్చు. స్పెక్యులేషన్‌కు సమయం కాదు.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు; రోహిణి; మృగశిర 1,2 పాదాలు)

ఈ రాశివారికి సంతృప్తిగా ఆదాయం వుంటుంది. భార్య బిడ్డల వల్ల సౌఖ్యం, వ్యాపారాభివృద్ధి, కొత్త పెట్టుబడులకు మంచి అవకాశం లభించును. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు, ప్రమోషన్ అవకాశాలున్నాయి. బహుమతులు లభించడం, శుభ కార్య నిర్ణయాలు జరుగును. బిడ్డల కోసం ఎక్కువ ఖర్చు చేయడం, కొన్ని పనులలో తొందరపాటు, గందరగోళం ఏర్పడవచ్చు. అధికారుల తోడ్పాటు, గౌరవ మర్యాదలు బాగుంటాయి.

మిథునం

(మృగశిర 3,4 పాదాలు; ఆర్ద్ర; పునర్వసు 1,2,3 పాదాలు)

స్థిరబుద్ధి, అనుకొనని అభివృద్ధి ఈ నెలలో కనిపించవచ్చు. బుధుని అనుకూలత వల్ల కార్యానుకూలత, ఆర్థికస్థితి బాగుంటుంది. కొన్ని పాత సమస్యలు పరిష్కారానికి వస్తాయి. దూర ప్రయాణాలు, శుభ వార్తలు వినడం, నెల ప్రథమార్థంలో వ్యాపారంలో మంచి అభివృద్ధి ఉంటుంది. కుటుంబ సౌఖ్యం వుంటుంది. కుటుంబ సభ్యులకు క్రొత్త వస్తువులు కొంటారు. పిల్లల విద్యావృద్ధి బాగుంటుంది. అన్ని రంగాల వారికి ఆదాయం బాగుంటుంది. బంధువులతో తగాదాలు, వ్యాజ్యాలు వాయిదా పడటం, కొద్ది ఆరోగ్య లోపం, పనిభారం ఉంటుంది.

కర్కాటకం

(పునర్వసు 4పాదం; పుష్య; ఆశ్లేష)

కుటుంబ సభ్యుల అనుకూలత, వారి సౌఖ్యం బాగుంటుంది. కుజుడు ధన స్థానాన వుండుట వలన వృత్తి వ్యాపారాలందు మంచి ఆదాయం, సాంస్కృతిక శుభ కార్యాలందు పాల్గొనడం అధికార ముఖ్యుల తోడ్పాటుతో పనులు చక్కబడడం జరుగును. స్పెక్యులేషన్‌లో లాభం, కోర్టు కేసులు పరిష్కారమవుతాయి. కోపం ఎక్కువగా వుంటుంది. ఋణాలివ్వడం, హామీలివ్వడం మంచిది కాదు. శుభ కార్యాలు వాయిదా పడవచ్చు.

సింహం

(మఖ; పుబ్బ; ఉత్తర 1పాదం)

ఈ రాశి వారికి కోరికలు, గర్వమైన మాటలు ప్రస్ఫుటమవుతాయి. పనులందు అనుకూలత, ఆదాయం బాగుంటుంది. ఆస్తులవల్ల, వృత్తి వ్యాపారాల నుండి రాబడి పెరుగుతుంది. పెద్దలను, పాత మిత్రులను కలుసుకొనడం కుటుంబ సంబంధమగు విలువైన వస్తువులు కొనడం జరుగుతుంది. స్పెక్యులేషన్ సామాన్యం. నూతన వ్యాపార పెట్టుబడులకు మంచి సమయం. అయితే పనులు నిదానంగా జరగటం, కోపమెక్కువ కావటం, ఆరోగ్య లోపం, చిన్న గాయాలు, వస్తు నష్టం జరుగుతుంది. తగాదాలు తగ్గించుకోండి.

కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు; హస్త; చిత్త 1,2 పాదాలు)

రాశి నాధుడు బుధుడు రవికి చేరుట వల్ల మంచి తెలివి తేటలు, పనులు సాధించుకొన గల్గు చేర్పుంటుంది. అయితే ఆందోళన ఎక్కువగా పనులందు కనిపించును. ఈరాశి వారికి ఆదాయం, ఆస్తులపై రాబడి ఉంటుంది. కోర్టు కేసులు అనుకూలంగాగలవు. రావలసిన బాకీలు కొంత మేరకు లభిస్తాయి. కీర్తి ప్రతిష్ఠలు బాగున్నా శ్రమ కూడా పనులలో కనపడుతుంది. ఆరోగ్యం సరిగా వుండదు. వ్యాపార తగాదాలు లేకుండా జాగ్రత్తపడాలి. కుటుంబ సభ్యుల అనారోగ్యం స్వల్పంగా ఉంటుంది.

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.

తుల

(చిత్త 3,4 పాదాలు; స్వాతి; విశాఖ 1,2,3 పాదాలు)

అందరిని ఆకర్షించే వ్యక్తిత్వం, మిత్రుల అధికారుల తోడ్పాటు బాగుంటుంది. ఆశించిన విధంగా వృత్తి, వ్యాపారులకు ఆదాయం ఉంటుంది. క్రొత్త పెట్టుబడులకు, వ్యాపారానికి మంచి సమయం. స్పెక్యులేషన్ బాగుంటుంది. శుభకార్యాలలో పాల్గొనడం, మంచి వార్తలు వినడం జరుగుతుంది. విద్యార్థులకు అభివృద్ధి కలదు. క్రొత్త సాహవాసాలు చేస్తారు. మాసంలో రెండవ భాగం ఆర్థికంగా తాత్కాలిక సమస్యలు ఎదురవుతాయి. ఉద్యోగులకు అధికారులతో భేదాభిప్రాయాలు, ఖర్చు పెరగటం, వస్తు దొంగతనం జరుగుతుంది.

వృశ్చికం

(విశాఖ 4పాదం; అనూరాధ; జ్యేష్ఠ)

వృత్తి వ్యాపారాలందు అభివృద్ధి, నిర్వహణశక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు, శ్రమ ఎక్కువగా వుండడం, క్రొత్త వారితో పరిచయాలు వుంటాయి. దూర ప్రయాణాలు, శుభ కార్యాలలో పాల్గొనడం, అనుకొనని వ్యాపార అవకాశాలు లభించడం జరుగుతుంది. మాసం రెండవ భాగాన బంధువుల, కుటుంబ సభ్యుల అనారోగ్యం బాధిస్తాయి. వరసబెట్టి ఖర్చులు సైనబడతాయి.

ధనుస్సు

(మూల; పూర్వాషాఢ; ఉత్తరాషాఢ 1పాదము)

గురువు ద్వితీయాన వుండుట వల్ల సంపద, డబ్బు తృప్తికరంగా వుంటుంది. వ్యవహారాలలో పెద్దరికం నిలుపుకొనడం, వృత్తి, వ్యాపారాలందు ఆదాయం బాగుంటుంది. ఆస్తుల లావాదేవీలు జరుపుకొనుటకు మంచి సమయం. క్రొత్త అగ్రిమెంట్లు, వ్యాపార భాగస్వాములు కావడం జరుగవచ్చు. ఉద్యోగులకు అధికారుల వద్ద పలుకుబడి, స్థానమార్పు వుంటుంది. దూర ప్రయాణాలు, బాకీలు వసూలు జరుగ గలవు. స్త్రీలకు కుటుంబ సౌఖ్యం, విద్యార్థులకు విజయం వుంటుంది.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు; శ్రవణ; ధనిష్ఠ 1,2 పాదాలు)

కష్టంలో కార్యాలు సాధిస్తారు. ఈరాశి వారికి శుక్రుని స్వక్షేత్రసిద్ధి వల్ల అనుకొనని ఆదాయం, వాహనం, వస్త్రాభరణాలు, స్థలాలు, భూములు కొనడం జరుగుతుంది. దూరవార్తల వల్ల మంచి పరిణామాలు జరగటం, స్పెక్యులేషన్ లాభిస్తుంది. ఉద్యోగులకు స్థానమార్పు ప్రమోషన్ అవకాశాలుంటాయి. అష్టమ కుజ దోషం వల్ల పనులలో ఆటంకాలు, ఆందోళన కలుగుతుంది. కోర్టు పనులు వాయిదా పడవచ్చు. బంధు వియోగం. ఉదరకోశ రుగ్మతలు కలుగుతాయి.

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు; శతభిష; పూర్వాభాద్ర 1,2,3 పాదాలు)

ఆర్థికాభివృద్ధి, వస్తు సేకరణ బాగుంటాయి. వృత్తి వ్యాపారాలందు సామాన్య ఆదాయం, బంధుమిత్రుల తోడ్పాటుతో ఆర్థిక వ్యవహారాలను పరిష్కరించుకోవడం జరుగుతుంది. ఉద్యోగులకు అధికారుల తోడ్పాటు వుంటుంది. వ్యాపార తగాదాలు పరిష్కరించుకోవడం మంచిది. మాట అదుపులో పెట్టుకోవడం మంచిది. అయితే అనవసర ఖర్చులు పెట్టుట, ఉద్యోగులకు పనిలో శ్రమ, భార్యకు అనారోగ్యం, అశుభ వార్తలు వినడం జరుగుతుంది.

మీనం

(పూర్వాభాద్ర 4పాదం; ఉత్తరాభాద్ర; రేవతి)

రవి, బుధులు కుటుంబ భావాన వుండుట వల్ల కుటుంబ ఆదాయ వృద్ధి బాగుంటుంది. కీర్తి ప్రతిష్ఠలు బాగుంటాయి. బిడ్డల వివాహం, ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. దూర ప్రయాణాలు, శుభ కార్యాలలో పాల్గొనుట, వ్యాపార వృత్తి రంగాలలో ఆదాయం బాగుంటుంది. బాకీలు వసూలు కొంత జరుగుతుంది. వ్యాపార లావాదేవీలలో ఆందోళన. భాగస్తులతో భేదాభిప్రాయాలు కలుగవచ్చు. బంధువియోగం. కుటుంబ సభ్యుల అనారోగ్యం బాధించ వచ్చును. విద్యా, ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు మంచి ప్రయత్నాలిస్తాయి.

సినిమా

13 పేజీ కొరవ

"వి.ఐ.పి"

"యువతీ యువకులకు గిలిగింతలు పెట్టే చిత్రం", అన్నారు డి. సభాపతి. ఈ తమిళుని దర్శకత్వంలో తయారౌతున్న "వి.ఐ.పి" చిత్రంలో ప్రభుదేవా, అబ్బాస్, రంభ, సిమ్రాన్, అనుపమ్‌ఖేర్, రామిరెడ్డి, మణివణ్ణన్, పాత్రధారులు. మాటలు: శ్రీరామకృష్ణ, గీతాలు: సిరివెన్నెల సీతారామశాస్త్రి, భువన చంద్ర, సామవేదం. సంగీతం: రంజిత్.

"జాకీ చాన్"

"ఎన్నికలలో మెజార్టీ కోసం రెండు పార్టీలు జరిపే కిడ్నాప్‌లు, వగైరా వగైరా చిత్రమైన సంఘటనలు ఈ చిత్రంలో ప్రధానాంశాలు," అన్నారు థ్రిల్లర్ మంజు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, ఫైట్స్, దర్శకత్వంలో తయారౌతున్న "జాకీ చాన్" చిత్రంలో ఈయనతోపాటు సుమన్, అరుణ్ పాండ్యన్, సితార, రక్ష, అవినాశ్, సత్య ముఖ్య పాత్రధారులు. రచన: పోసాని మురళీకృష్ణ, సంగీతం: సాధుకోకిల.

"తపస్వి"

ఇది క్రైమ్ సబ్జెక్టు. కాని, టైటిల్ మాత్రం "తపస్వి". "విజయవంతమయ్యే ప్రతి మగాడి వెనుక ఒక ఆడది ఉంటుందనేది ఆంగ్లనానుడి. ఒక స్త్రీ సహాయంతో ఒక ఇంజనీరు, ఉన్నత శిఖరాలను అధిరోహించాలను కుంటాడు. ఆ తలంపులో భాగంగానే ఆమెను పెళ్లి చేసుకొంటాడు. కొన్నాళ్లకు ఆమె అతన్ని అలక్ష్యం చేస్తుంది. ఆ గొడవలో ఆమెనతను హతమారుస్తాడు. కోర్టులో స్వయంగా లొంగిపోతాడు," అని డైరెక్టర్ ఎం.వై. రెడ్డి టూకీగా కథను వివరించారు. ఈ చిత్రంలో రాగిణి, ప్రసాద్‌బాబు, గౌతంరాజు, అనితాచౌదరి, ప్రియాంక, ప్రసాదరావు నటించారు. రచన: కాశీ విశ్వనాథ్.

అభిరుచి మారలేదు!

ఇద్దరు హీరోయిన్స్, ఆరు పాటలూ, ఏడు ఫైట్స్‌తో ఏదో ఒక కథను రీల్లు చుట్టేసి, విడుదల చేయడంతో బాక్సాఫీస్ సూత్రాలను తాము బాగా పాటించినట్టు దర్శక, నిర్మాతలు ఇంకా భావిస్తున్నారు. ముందుగానే కేసెట్లు విడుదల చేస్తున్నారు. తర్వాత నటవర్గం, సాంకేతిక వర్గంతో ఊరూరా విజయయాత్రలు చేస్తున్నారు". కాని, మాకు ఈ హంగులు, ఆర్భాటాలు 'అక్కర్లేదు. కొత్తదనం చూపించండి' అంటున్నారు ప్రేక్షకులు. నిర్మాతలు మారేదెప్పుడో కదా?

కనుక్కోండిచూద్దాం - 6

క	ను	క్	స	మ	య
శ్య	ళ్యా	త్య	రో	టా	స్
ప	మ	ట్	జా	కృ	బు
సం	ఘు	దే	వి	ము	ష్ణా
ప్ర	వి	వు	ణ	డ్డి	రె

ఈ పజిల్‌లో నలుగురు తారలు, ఒక దర్శకుడు ఉన్నారు. కనుక్కొని ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి. రూ.50 లు బహుమతి పొందండి!

కనుక్కోండిచూద్దాం - 6 జమీన్‌రైతు, నెల్లూరు - 4

అన్ని రకముల కోర్సులను అత్యుత్తమ రీతిలో అందచేయు సంస్థ

PROFOUND GROUP OF INSTITUTIONS

SODHAN NAGAR, BACK SIDE RTC, NELLORE

స్పోకెన్ ఇంగ్లీషు, గ్రామర్, కంప్యూటర్ ఎడ్యుకేషన్ మరియు స్కూలు విద్యార్థులకై ప్రత్యేక వేసవి శిక్షణా తరగతులు.

TOEFL, GRE, MAT, CAT, CMBA December '97 ప్రవేశ పరీక్షలకై శిక్షణ BSRB, RRB మొదలైన కాంపిటీటివ్ పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును.

PHILIPS


కలర్, B/W టీవీలు, రేడియోలు, స్టీరియోలు, కారు స్టీరియోలు, మిక్సీలు, ఐరన్‌లు, షేవర్లు, జ్యూసర్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్‌లు

ఆథరైజ్‌డ్ డీలరు ఫోన్: 323446

S.S. పాయింట్

రమాకాంత్ లాడ్జి ఎదురుగా, ట్రంకురోడ్డు, నెల్లూరు

సినిమాలైనా మానేస్తా కాని వళ్లు మాత్రం పెంచను : మీనా



రామాయణం చిత్రంలో పట్టాభిషేక దృశ్యం.

నటి మీన కాస్త తగ్గినట్లు కనిపించింది. ఆ విషయమే ఆమెతో చెప్తే, "థ్యాంక్స్‌ండి. ఏ సినిమా స్టార్‌తోనైనా మీరు కాస్త లావు తగ్గినట్లుంది అని అంటే, థాంక్స్ చెప్పడం మామూలే. కాని, నేను డబుల్ థాంక్స్ చెప్పాలి. ఒక సినిమా కోసం ఉద్దేశపూర్వకంగానే కాస్త ఒళ్లు పెంచుకొన్నాను. 'భామనే - సత్యభామనే' చిత్రం కోసం కాస్త లావెక్కక తప్పింది కాదు. ఆరేళ్ళ బిడ్డకు తల్లిగా కనబడాలి కదా? అందుకని ఐస్‌క్రీమ్, చాక్‌లెట్లు విపరీతంగా ఆరగించి, స్థూలకాయురాల్ని అయ్యాను. ఆ చిత్రం తర్వాత మళ్లీ లావు తగ్గించడానికి ఎన్ని అవస్థలు పడ్డానో. తగ్గడమేచాలా కష్టం. ఇటుపైన ఏ చిత్రంలోనైనా నేను కాస్త ఒళ్లు పెంచుకోవాలని సూచిస్తే అసలా చిత్రమే మానేస్తానే గాని, ఇక చచ్చినా ఒళ్లు పెంచుకోను. ఆర్టిస్టుకు ఒళ్లు పెంచుకోవడమంటే కష్టాలుకొని తెచ్చుకున్నట్లే అంది మీన.

వసవీట్లు

"వి.ఐ.పి" చిత్రానికి నాయికగా బొంబాయి నుంచి ఐటిపల దిగుమతి చెసుకోబడిన సిమ్రాన్ చలాకీ యువతే కాక వసపిట్ట కూడ. ఆమె తెలుగు భాషను అప్పుడే కొద్ది కొద్దిగా నేర్చుకునేసిందట. "ఏ భాష అయినా ఏమంత కష్టం – నేర్చుకోవాలనే కుతూహలం వుండాలేగాని? అసలు ఏ ఆర్టిస్టైనా తాను నటించే చిత్రం భాష కొద్దో గొప్పో తెలిసి వుంటేనే నటించడం తేలిక. అందులో చెడ్డ మాటలు ముందుగా తెలుసుకోవడం చాలా అవసరం. మనకు తెలీదనుకొని ఎవరైనా అలాంటి చెడ్డ మాటలు ప్రయోగించారను కోండి; వెంటనే మనం గుర్తు పట్టెయ్య వచ్చు; వార్ల భరతం పట్టొచ్చు కూడా," అని సిమ్రాన్ అంటే, " అసలు ద్వంద్వార్థాలున్న తెలుగు సినిమా డైలాగులు చెప్తే చాలు - కొన్ని చెడ్డ మాటలు వచ్చేసినట్లే," అని ఆమెతో ఎవరో అన్నారట కూడా. ఏప్రిల్ 4వ తేదిన సిమ్రాన్ తన పుట్టిన రోజు పండుగ జరుపు కున్నది. 'సిమ్రాన్' అంటే అర్థమేమిటని ఆమెనే అడిగితే, గట్టిగా కళ్లు మూసుకొని, "ఐది" అంది. "అంటే, ఏమిటి? బోధపడేలా చెప్పండి," అంటే, "సిమ్రాన్ అంటే - ధ్యానం," అని చెప్పిందామె.

"పిరికి పందలు"

"నూటికి నూరు పాళ్లు వినోదాత్మక చిత్రం. హీరో, హీరోయిన్ తప్ప, తతిమా పాత్రధారుల నంతా ఎంపిక చేశాం", అన్నారు ఏలూరు శ్రీ మల్లికార్జున్. ఈయన దర్శకత్వం వహించే "పిరికి పందలు" చిత్రంలో బ్రహ్మానందం, తనికెళ్ళ భరణి, బాబూమోహన్, సుధాకర్, గుండుహనుమంతరావు, ఉత్తేజ్, గొతంరాజు, మల్లికార్జునరావు నటిస్తారు. మాటలు: దురికి మోహన్‌రావు. సంగీతం: గురురాజ్.

కొరవ 12 పేజీలో

రేఖకు ప్రేమే దైవమట!

ప్రముఖ హిందినటి రేఖ, తనకు ప్రేమే దైవమని పూజిస్తూ వుంటుంది. ఎదుటివారు తనను ప్రేమించినా ప్రేమించక పోయినా తాను మాత్రం వారిని ప్రేమిస్తూనే వుంటాను అంటుంది. జీవితంలో ప్రేమను మించిన పెన్నిధి లేదని, ప్రేమ తత్వం ఆమె నుంచి వేరుకావట మంటే జీవనాధారాల నుంచి తొలగి పోవటమేనని, ప్రేమను దైవంగా పూజించటం, అనుభవించటం, ఆనందించటం, అందరూ నేర్చుకున్న నాడు వారు భార్యకు కూడా భయపడరని, అలాంటి వారికి ఈ లోకం స్వర్గసీమ అవుతుందని రేఖ అభిప్రాయం. ప్రేమించకుండా, ప్రేమించ బడకుండా జీవించటం వ్యర్థం అంటుందామె. అయితే నిజ జీవితంలో ప్రేమించడం ద్వారా సాధించిన విజయాలకన్నా పొందిన విషాదాలే ఎక్కువ ఆమెకు; చిన్నప్పుడే సినిమాల్లో చేరటం వల్ల అపురూపమైన బాల్యంలోని ఆనందాన్ని; పెద్దయ్యాక పలువురు హీరోల సరసన నటించటం వల్ల అది సృష్టించిన సమస్యల వల్ల యవ్వన మాధుర్యాన్ని; విహహమైన తర్వాత ఏర్పడిన పరిస్థితుల వల్ల సంసార సుఖాన్ని కోల్పోయానని నిరాశ వ్యక్తం చేసింది రేఖ. జీవితంలో ఎన్నో చేదు అనుభవాలను చవిచూచిన తాను ఇంకా బ్రతికుండ డానికి కారణం ప్రేమను దైవంగా భావించటమే నన్న ఆత్మ విశ్వాసాన్ని వెల్లడించింది ఆమె. ప్రేమించే శక్తి తనలో నశించిన నాడు మరణిస్తుందట.

సహజ సౌందర్యాలకు సకుటుంబ వస్త్రాలయం

పెళ్లి పట్టుచీరల ప్రత్యేక నిలయం

బొమ్మన బ్రదర్స్

లేడీస్ అండ్ జెంట్స్ క్లాత్ షోరూం

బ్రంక్ రోడ్, కాపు వీధి, నెల్లూరు. ఫోన్ : 28475

నన్ను ప్రేమించేవాడి నా మొగుడు కావాలి!



పసిపిల్ల లాంటి దాన్ని నేను; పరిణతి చెందిన వాడి నన్ను భరించ గలడు. సినిమాలకు సంబంధించిన వారిని నేను చచ్చినా పెళ్లాడను. ఈ సినిమా వాళ్లు – మూడ్ పచ్చి పిలిస్తే – నేనిప్పుడు బిజీ అని సెల్ ఫోన్‌లో చెప్తారు. నాకు కాబోయే వాడు ధనవంతుడు కానక్కర్లేదు; ఖరీదైన దుస్తుల లోపల కుళ్ళుబుద్ధులు కల్గిన వారిని చాలామందిని చూసేశాను నేను; నన్ను ఆరాధించి, అర్థం చేసుకొని, నన్ను గాఢంగా ప్రేమించే వాడు దొరికితే తాళి కట్టించాడాన్ని – అన్నది మమతా కులకర్ణి.

వినోద్ వద్దు – సాయి కావాలి!

కన్నడ నటుడు వినోద్‌కుమార్‌ను కర్నాటక రాష్ట్రం వెళ్లిపొమ్మంది; అతనికి డబ్బింగ్ చెప్పే తెలుగు యువకుడు సాయి కుమార్‌ను కర్నాటక రాష్ట్రం ఆహ్వానించింది. కన్నడంలో చాలా చిత్రాల్లో సాయి హీరో. చిరంజీవి, రాజశేఖర్‌ల చిత్రాలకు తమిళంలో వాయిస్ ఇచ్చింది సాయే. అలాగే తమిళంలో రజని నటించిన తెలుగు డబ్బింగ్ చిత్రాలకూ సాయే గాత్రధారి. ఇప్పుడిప్పుడే సాయిని తెలుగు చిత్ర పరిశ్రమ కూడా గుర్తిస్తూంది. చాలా తెలుగు చిత్రాలలో నేడు అతను ముఖ్యపాత్రధారి. సాయి నటించిన ఒక కన్నడ సంస్థ చిత్రంలో సుమన్ హీరో. ఇతనికీ తెలుగు చిత్రాలలో కంఠదానం చేసింది సాయే.

చెల్లెలి కోసం అక్క త్యాగం

"తన చెల్లెలి జీవితం కోసం తన సుఖాలు సైతం దూరం చేసుకొన్న ఒక అక్క కథ. 'కర్పూరదబొంబె' అనే కన్నడ చిత్రం ఆధారంగా తయారైంది," అన్నారు సాగర్. ఈయన దర్శకత్వంలో తయారైన "మాఅక్క బంగారం" చిత్రంలో వినోద్‌కుమార్, ఆమని, శివాజీరాజా, కీర్తన, కోట శ్రీనివాసరావు, బాబూమోహన్, జనార్థన్, నర్రా, బడితాతాజీ, కల్పన, శకుంతల నటించారు. సంగీతం: కోటి.

ఎమ్మెస్‌రెడ్డి కలనిజమైంది!

ఎమ్మెస్ రెడ్డి కేవలం కాసుల కోసం తాపత్రయ పడే సగటు నిర్మాత కాదు. ఆయనొక స్వాప్నికుడు; ఏదో సాధించాలనే తపనతో తపతపలాడడం ఆయన తత్వం. సహజకవి కావడంతో భావ సంపద పుష్కలంగా వుంది. ఆ భావనా పటిమతో భవిష్యద్దర్శనం చేయడం ఆయనకు దేముడిచ్చిన వరం. ఇంగ్లీషులో విజనరీ అంటారే - అటువంటి మానసం ఆయనది. తన జీవితంలో - పది మంది చేయని, చేయలేని పని ఒకటి చేసి చూపించాలనే స్వప్నం ఆయనకు ఎప్పటి నుంచో వుంది; అదిప్పుడు నిజమైంది. రామాయణం చిత్రం ఆయన సృష్టించిన అద్భుత దృశ్య కావ్యం. 3 వేల మంది బాలబాలికలతో రెండేళ్లకు పైగా శ్రమించి ఈ సుందర స్వప్నం నిజం చేసుకొన్నారాయన. ఆ పిల్లల కోసం ఒక స్కూలు పెట్టి, తర్ఫీదు ఇచ్చి, అత్యంత క్లిష్టమైన రామాయణ కథ కనుగుణంగా వారి హావభావాలను మలచడం ఎంత ప్రయాసతో కూడిన కృషో చెప్పకుండానే మనం అర్థం చేసుకోవచ్చు.

చిత్ర నిర్మాణంలో లోపాలు లేక పోలేదు; అనంతమైన రామాయణ గాథను ఒకటిన్నర గంట నిడివికి సంక్షిప్తీకరించడంలో చిన్న చిన్న పొరపాట్లు దొర్లిన మాట నిజమే. కాని కేవలం పిల్లలతో నిర్మించిన ఈ చిత్రం - పిల్లలకు, యువతరానికి రామాయణాన్ని పరిచయం చేసేందుకు ఎంతో వుపకరిస్తున్నది. ఆయన కృషి శ్లాఘనీయం; అందులో ఆయన విజయం అభినందనీయం.

కళ్ళద్దాలెప్పటివి?

మనమిప్పుడు ధరించే కళ్ళద్దాలను ఏడువందలేళ్ల క్రితం - 1285లో - ఇటలీలో కనిపెట్టారు. మొదట ఒక అరబ్ జాతీయుడు అద్దాల ద్వారా వస్తువులను పెద్దవిగా చేసి చూడవచ్చని కనిపెట్టాడట. దాన్ని ఆధారం చేసుకొని ఇటలీ శాస్త్రవేత్తలు కళ్ల లోపాలను అద్దాలతో సవరించే విజ్ఞానం వృద్ధి చేశారు. 1430 నుంచి ఇటలీ ద్వారానే ప్రపంచ మంతా కళ్లద్దాలు వ్యాపించాయి.

తుపాకిమందు చైనాది!

తుపాకులు, బాంబుల్లో వాడే పేలుడు పదార్థాన్ని తొలిగా కనిపెట్టింది చైనీయులు. పదకొండు పందలేళ్ల క్రితమే వారు బొగ్గు, గంధకం కలిపి పేలుడు మందు తయారు చేశారు. మొదట్లో దీన్ని వెదురు బాణాలలో పెట్టి పేల్చేవారట. ఆ తర్వాత ఫిరంగులు తయారయ్యాయి. అయితే దాదాపు -4 పందల సంవత్సరాల పాటు - 1300 వరకు - ఈ తుపాకి మందు తయారు చేసే పద్ధతి తెలుసుకోవడం ఐరోపా వాసులకు సాధ్యం కాలేదు. చైనీయులు దీన్ని రహస్యంగా కాపాడారు.



Phone: 329519



KIDS CONVENT

(TEACHING & CARING BY KERALITES)

BESIDES SPINNING MILL, GAYATHRI NAGAR, NELLORE - 524 004

CLASSES: IMAGE CLASS, L.K.G., U.K.G. & I Standard to V Standard

ADMISSIONS ARE GOING ON

CLASSES: 1st June 1997

OUR SALIENT FEATURES

- *Kids Convent introduces western style of Education for the first time in Nellore.*
- *Kids Convent kids learn in an exclusive funny way.*
- *Kids Convent has only 15 kids in each Class.*
- *Your kids are picked up & dropped at your door-step by kids convent Maruti Vans.*

SAI

SREE PADMAJA

ENGLISH & TELUGU MEDIUM HIGH SCHOOL

Br - I : Near A.P. Godowns, Vedayapalem, Nellore, Ph: 328275

Br - II : Besides Spinning Mill, Gayathri Nagar, Nellore, Ph: 327668

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Nayagara Paper Products (India) Limited, Nellore